

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 220 | ఎడిటర్ : బరిగెల శివ | ఆదివారం 06, జూలై 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


## భూ భారతిలో..

# భూమ్యాపుల బాగోతం !




డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

విలేజ్ మ్యాప్‌కు గూగుల్ మ్యాప్‌కు పొంతన - లేని సర్వే నెంబర్లు

ఏ గ్రామంలో చూసిన భూకబ్జాదారుల కోసం ప్రత్యేక వెసులుబాటు

గ్రామ నక్షలను మార్చే స్థాయికి దిగజారిన సర్వేయర్లు


భూభారతితో భూముల శాశ్వత పరిష్కారం సద్దుమణిగింది

సీఎం రేవంత్ రెడ్డి వ్యూహరచనలను తొక్కేస్తున్న అధికారులు

ధరణి చట్టం..భూభారత చట్టం భూకబ్జాదారులకు ఒకలాగా సామాన్యులకు ఒకలాగా పనిచేస్తున్నాయి

గతంలో కొండలకు,గుట్టలకు రోడ్లకు రైతుబంధు ఇచ్చారు..ప్రస్తుతం జరుగుతున్నది ఏంది ?

ఎటు చూసినా ఇబ్బందుల పాలయ్యేది సామాన్యులే : డాక్టర్ బరిగెల శివ



హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

అధికారుల వ్యక్తిగత స్వలభాల కోసం భూభారత చట్టాన్ని పావుగా వాడుకుంటున్నారని డాక్టర్ బరిగెల శివ తీవ్రంగా పరిగణించాలన్నారు.గతంలో ఆఫ్లైన్ వినతి పత్రాలతో అధికారులు నేరుగా విచారణ కొనసాగించి బాధితులకు తగిన న్యాయం చేసేవార న్నారు.ధరణి చట్టం ఏర్పడ్డాక ప్రతి సమస్య మీసేవ ఆన్లైన్ దరఖాస్తులతో ముడిపడి ఉండడంతో సంవత్సరాల తరబడి వినతి పత్రాలు చేసుకోవాల్సిన భూ సమస్యల బాధితులు ఆన్లైన్ కాలమ్స్ మొరాయిస్తూ ఉండడంతో పలు విధాల ఇబ్బందులను ఎదుర్కొంటుండడంతో పాటు భూబాధితులంతా లక్షల సంఖ్యలో పెరిగిపోతున్నారన్నారు.ధరణి చట్టం తెలంగాణ భూములపై విధ్వంసాన్ని సృష్టించిందని నిపుణులు పలుమార్లు హెచ్చరించినప్పటికిని ప్రభుత్వాలు వాటన్నిటిని తోసిపుచ్చి ధరణి చట్టాన్ని దర్జాగా కొనసాగించి భూముల విధ్వంశాలకు పాల్పడిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో లక్షల కొద్ది రైతులు సాదా బైనమాల పేర్ల మీద పట్టా పాస్బుక్ లకు అర్జీ పెట్టుకోగా నేటికీ సమస్యలు పరిష్కారం కాకపో వడం విచారకరమన్నారు. సరియైన ఆధారాలతో సరియైన సాదా బైనమా లతో సరియైన ధ్రువపత్రాలతో మౌఖిక మోకాను సంవత్సరాల కాలం పాటు సాగు చేసుకుంటున్న రైతులకు పాసు బుక్కులు మంజూరు చేయాల్సిన అధి కారులు కార్యాలయాలు చుట్టు తిప్పు కుంటూ విపరీతమైన ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. పైసా వ్యాపా రాలకు అలవాటు పడిన అధికారులు అక్రమమైన సాదా బైనామాలను సృష్టిం పజేస్తూ విచారణలు కొనసాగించ కుండానే అడ్డదారి మార్గంలో లక్షల సంఖ్యలో పాసుబుక్కులు మంజూరు చేయడం తెలంగాణ రాష్ట్రంలో చూడ ముచ్చటగా జరిగిపోయిందన్నారు. అసైన్డ్ భూములలో దళితులకు చెందా ల్సిన భూములను ప్రభుత్వం ఆధీనం లోకి తీసుకొని పేదవాళ్లకు తీవ్ర అన్యా యం చేసిందన్నారు. ధరణి చట్టం జిల్లా కలెక్టర్

- మిగతా 2లో..

## చిన్నారులపై లైంగిక దాడి కేసుల్లో కఠిన శిక్షలు

సామాజిక మాధ్యమాల విషయంలో జాగ్రత్తలు

లైంగిక వేధింపుల నుంచి పూర్తిస్థాయి రక్షణకు చర్యలు

పిల్లలు, మహిళల రక్షణకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నాం

లైంగిక దాడులపై సదస్సులో సిఎం రేవంత్ రెడ్డి




7

## అసెంబ్లీలోనే చర్చిద్దాం రండి

ఏ అంశమైనా చర్చకు మేం సిద్ధం

బనకచర్ల కావచ్చు..మరేదైనా కావచ్చు

ప్రెస్‌క్లబ్ కాదు..అసెంబ్లీలో సరైన వేదిక

కెటిఆర్ వ్యాఖ్యలపై మంత్రి పొన్నం స్పందన



7



## ఆస్పత్రి నుంచి కెసిఆర్ డిశ్చార్జ్

హైదరాబాద్,జూలై5(జై భీమ్ న్యూస్) :

మాజీ ముఖ్యమంత్రి, భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ సోమాజిగూడ యశోద ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయ్యారు. సాధారణ ఆరోగ్య పరీక్షల్లో భాగంగా ఆయన గురువారం ఆసుపత్రిలో చేరారు. బ్లడ్ షుగర్, సోడియం స్థాయులు మానిటర్ చేయడానికి ఆసుపత్రిలో చేరాల్సిందిగా వైద్యులు సూచించారు. దీంతో ఆయన రెండు రోజులు అక్కడే ఉండి చికిత్స పొందారు. ప్రస్తుతం కేసీఆర్ ఆరోగ్య పరిస్థితి మెరుగుపడటంతో శనివారం ఉదయం ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయి నందినగర్‌లోని నివాసానికి వెళ్లారు.

## కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం

అద్దె బస్సులు అందించిన మహిళా సంఘాలకు చెక్కులు

ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భట్టి

వివరాలు 2లో

## వ్యవసాయంపై ఎక్కడ చర్చ పెట్టినా సిద్ధమే

సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఈనెల 8న సిద్ధంగా ఉంటా

ఎవరు రైతులకు మేలు చేశారో...చేయలేదో తేలుస్తాం

ఈ చ్చకు కేసిఆర్ అవసరం లేదు...నేను చాలు

మీడియా సమావేశంలో రేవంత్‌కు కెటిఆర్ ప్రతిసవాల్

2



# భూభారతిలో 'భూమ్యాపుల' బాగోతం

కార్యాలయ పరిధిలో కలిగిన ట్రిబ్యునల్ రెవెన్యూ కోర్టు ఆధారంగా జిల్లా కలెక్టర్ యంత్రాంగం మంజూరు చేసిన ఆర్డర్లకు కూడా నేటికీ పాసుబుక్కులు రాకపోవడం సామాన్యులను చిత్రహింసలకు గురి చేస్తుందన్నారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ధరణి చట్టం భూభారతి చట్టం పెద్దగా తేడా లేనివిధంగా కొనసాగుతున్నాయని ప్రజలు ఆందోళన చెందుతున్నట్లు అన్ని మండల కేంద్రాలలో అన్ని జిల్లా కలెక్టర్ల కార్యాలయాల్లో భూభారతి చట్టం విలువలు సామాన్య ప్రజలకు చేరువ చేయడంలో అధికారులు తీవ్రంగా విఫలమైనారన్నారు.భూభారతి చట్టంపై అవగాహన కల్పించాల్సిన అధికారులు సామాన్య ప్రజలకు భూభారతి చట్టం ద్వారా ఏ విధమైనటువంటి హక్కుల లభిస్తాయో ఏ విధమైనటువంటి మేలు జరుగుతుందో ఏ విధమైనటువంటి లాభాలు చేకూర్చబడతాయో అవగాహన కల్పించుటలో విఫలమవుతున్నారన్నారు. ప్రధానంగా రైతులకు మేలు చేయబడడంలో రైతు భరోసా భూభారత్ చట్టం కల్పిస్తున్న హక్కుల్లో భాగంగానే ప్రభుత్వం ఆయా రైతులకు నిధులు మంజూరు చేయాల్సి ఉందన్నారు.ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో సాగు బడిలో కొనసాగుతున్న వ్యవసాయ విస్తీర్ణాలకు రైతు భరోసా నిధులు మంజూరు చేస్తున్న ప్రభుత్వం రైతులకు నేరుగా భూహక్కుల ఆధారంగా రైతు భరోసాను కల్పిస్తున్నారన్నారు.కొంత శాతం రైతులకు ఆధార్ లింకులతో పాటు బ్యాంకు అకౌంట్స్ సరియైన రీతిలో సరిచేయబడకపోవడంతో మొదటి దఫా రెండవ దఫా రైతు భరోసా నిలిపివేయబడినారన్నారు. క్రమక్రమేనాఅట్టి సమస్యలు సవరించబడి రైతులకు భరోసా అందజేయబడిందన్నారు.ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన పేరు మీద భూభారత్ చట్టాన్ని పటిష్ట పరుస్తున్నామంటూ రెవెన్యూ అధికారులు గ్రామస్థాయి మ్యాపులలోని సర్వే నెంబర్లను గందరగోళంగా మార్చి పారేస్తూ చాలా చోట్ల సామాన్య ప్రజల భూ హక్కులకు విఘాతం కలిగిస్తున్నారన్నారు.తప్పిపోయిన సర్వే నెంబర్లను గ్రామ నక్షలలో మారుస్తున్నామంటూ భూ భకాసురులు కబ్జాలు చేసిన భూములలో ప్రభుత్వ సర్వే నెంబర్లను ప్రైవేటు సర్వే నెంబర్లు గా మారుస్తూ గ్రామ నక్షలను ఆన్లైన్లో అప్లోడ్ చేస్తుండడం పట్ల సాధారణ ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన గ్రామ నక్ష సర్వే నెంబర్లు ఒక్కసారిగా మారిపోతుండడంతో సామాన్య రైతులు ఎవరికి చెప్పుకోవాలో తెలియక తలబాదుకుంటున్నారన్నారు.భూ సర్వే రికార్డుల కార్యాలయాలలో డిఐ స్థాయి అధికారిచే విచారణ కొనసాగించి పరిశీలించిన పిదప ఆయా గ్రామాల్లోని విలేజ్ మ్యాప్లను గూగుల్ సహాయంతో ఆన్లైన్లో అప్లోడ్ చేయడానికి సౌకర్యాలు కల్పిస్తే ప్రజలకు ఏ విధమైనటువంటి ఆక్షేపణలు ఉండేవి కాదన్నారు.తప్పుడు పహానిలను సృష్టించుకోవడం ఒకేత్తైతే తప్పుడు సాదా బైనామాలు తప్పుడు ధ్రువపత్రాలతో భూములు కబ్జాలు చేయడం మరో కోణంలో కొనసాగుతుండగా ప్రస్తుతం గ్రామ నక్షులలో సర్వే నెంబర్లు మార్పిడి చేసి భూములు కబ్జాలు చేస్తుండడం కొత్తరకం ట్రెండును తలపిస్తుందన్నారు.భూ భారతి చట్టం భూములకు ఏ విధమైన రక్షణ కల్పిస్తుందో ప్రస్తుత కాలంలో రెవెన్యూ అధికారులకే అవగాహన లేకుండా పోతుందన్నారు.రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని గతంలో ధరణి చట్టం ఇష్టానుసారంగా వాడుకోగా నేడు భూభారతి చట్టం అర్థం కాక రియల్ ఎస్టేట్ వ్యాపారం ఒక్కసారిగా పడిపోయిందని ప్రజల ముక్తకంఠంతో స్వరమెత్తుతున్నారన్నారు.సామాన్య రైతులు వ్యక్తిగత కుటుంబాల అవసరాల కోసం వ్యవసాయ భూములను విక్రయించుకోవాలన్నా పరిపరి విధాల అడ్డంకులు అడ్డుపడుతున్నాయన్నారు.ఇప్పటివరకు ధరణి చట్టాన్ని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారికంగా కొనసాగించడం పెద్ద పొరపాటు చేసిందని భావిస్తున్న తెలంగాణ ప్రజలు భూభారతి చట్టం రాష్ట్రంలోని అన్ని ఎమ్మార్వో కార్యాలయాలలో ఏ విధంగా కొనసాగించబడుతుందో తెలుపకుండా రహస్యంగా ఉంచుతుండడం వల్ల ధరణి చట్టం ద్వారా అన్యాయం జరుగుతుందని దానివల్ల లక్షల మంది సామాన్య ప్రజలు తప్పుడు సాదా బైనమాలు సృష్టించుకున్న భూ వ్యాపారస్తుల చేతిలో నేటికి దెబ్బ తింటూనే ఉంటున్నారన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి భూభారతి చట్టాన్ని ప్రతిష్టాత్మకంగా సామాన్య ప్రజల కోసం నిర్మించిన విధానాన్ని క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించే ముమ్మర ప్రయత్నాలు చేయాలన్నారు.ఇంచుమించు చదువుకున్న వ్యక్తులకే భూభారతి చట్టం అర్థం కాలేకపోతుండడం వల్ల సామాన్య ప్రజలకు ఈ విధంగా అర్థమవుతుందో తెలుపాలన్నారు.తీవ్రమైన ఇబ్బందులు పడుతున్న ప్రజలకు రెవెన్యూ శాఖ కొనసాగిస్తున్న అర్థరహిత నియమాల వల్ల భూభారతి చట్టం అవమానాల పాలయ్యే ఆస్కారం కనిపిస్తుందన్నారు.భూకబ్జాదారులకు భూ వ్యాపారస్తులకు నకిలీ పత్రాలు సృష్టించుకొని భూములు కాజేస్తున్న వాళ్లకు ధరణి చట్టమైన భూభారతి చట్టమైన ఉన్నత స్థాయిలో ఉపయోగపడుతుందని సామాన్య ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తు విమర్శిస్తున్న తరుణంలో గత పది సంవత్సరాల మోసాలకు తక్షణమే ప్రభుత్వం అడ్డుకట్ట వేయాలని సూచించారు.గ్రామస్థాయి ఆన్లైన్లో తప్పుడు మ్యాపులను పొందుపరిచిన సర్వేర్లపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని రెవెన్యూ శాఖ మంత్రిని రెవెన్యూ కమిషనర్ను ప్రభుత్వ ఉన్నత అధికారులను కోరారు.




# జ్ఞానపీఠ అవార్డు గ్రహీత రావూరి

**జూలై5న రచయిత జయంతి**

**విజయవాడ,జూలై5(జై భీమ్ న్యూస్):**

జ్ఞానపీఠ అవార్డు గ్రహీత రావూరి భరద్వాజ1927 జూలై 5వ తేదీన కృష్ణా జిల్లా లోని నందిగామ తాలూకా కంచికచర్ల సమీపంలోని మోగులూరు గ్రామంలో రావూరి కోటయ్య, మల్లికాంబ దంపతులకు జన్మించారు. వీరి విద్యాభ్యాసం 8వ తరగతి వరకే సాగింది. వీరిది దేశభక్తుల కుటుంబం. తండ్రి స్వాతంత్య్ర సంగ్రామంలో పాల్గొన్నారు. పేదరికంతో చినిగిన బట్టలు వేసుకున్నందుకు తరగతి గదిలో జరిగిన అవమానాల కారణంగా 8వ తరగతి అభ్యసిస్తున్నప్పుడు మధ్యలోనే చదువు ఆపివేశారు. బతుకు పోరాటం కోసం కూలీగా పనిచేశారు. తిండి కోసం సైన్యంలో చేరారు. 1948లో వివాహం అనంతరం తెనాలి చేరి అక్కడ ఒక ప్రెస్సులో పనిచేశారు. కొన్నాళ్ళ తర్వాత ఒక పత్రికకు ఉపసంపాదకుడుగా పనిచేశారు. ఆ ఉద్యోగానికి రాజీనామా చేసి కొన్నాళ్ళు ఒక కంపెనీలో సేల్స్‌మన్‌గా, ఆ తర్వాత హైదరాబాదు ఆకాశవాణి కేంద్రంలో కళాకారునిగా చేరినారు.పేదరికం నుంచి జ్ఞానపీఠ్ అవార్డు వరకు అతను సాగించిన జీవన సమరం ఎన్నో మలుపులు తిరిగింది.భరద్వాజ తన తొలి కథను 16 ఏళ్ల ప్రాయంలో వ్రాశారు. ఇది జానపద శైలిలోసాగే కథ. భరద్వాజపై చలం ప్రభావం అధికంగా ఉన్నది. చిన్నప్పుడు తాను పడ్డ కష్టాలు, బాధలు రావూరి రచనల్లో ప్రస్ఫుటంగా కనిపిస్తాయి. ఆయన రచనలో సాహిత్యమే కాదు, సాంఘిక విలువలూ కనిపిస్తాయి. రావూరి భరద్వాజను నిలబెట్టే రచనల్లో అతి ముఖ్యమైనది పాకుడురాళ్లు నవల. భారత దేశపు అత్యున్నత సాహితీ పురస్కారం 'జ్ఞానపీఠ అవార్డు' అందుకున్న మూడవ తెలుగు సాహిత్య దిగ్గజం డాక్టర్ రావూరి భరద్వాజ. ఆయన కలం నుండి జాలువారిన అద్భుత సంచలన నవల 'పాకుడు రాళ్ళు' ఏప్రిల్ 17, 2013న ఈయనకు ప్రకటించబడ్డ జ్ఞాన్‌పీఠ్ అవార్డు తెలుగు సాహిత్యానికే గర్వకారణం. విశ్వనాథ సత్యనారాయణ, సి.నారాయణరెడ్డిల సరసన ఇతన్ని ఈ అవార్డు చేర్చిననూ రచనా ప్రపంచంలో ఇతని శైలి మాత్రం అంతకంటె గొప్పది.

# టెక్సాస్‌లో భారీ వర్షాలతో వరదలు

**24మంది మృతి ..30మంది బాలికల గల్లంతు**

**న్యూయార్క్,జూలై5(జై భీమ్ న్యూస్):**

అమెరికాలోని టెక్సాస్ రాష్ట్రంలో గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో వరదలు సంభవించాయి. టెక్సాస్ రాష్ట్రంలో భారీ వర్షాలు కురవడంతో నదులు ప్రమాద స్థాయిని దాటి ప్రవహిస్తున్నాయి. టెక్సాస్ వరదలు ముంచెత్తడంతో ప్రజలు విలవిలలాడి పోతున్నారు. భారీ వరదలు విలయతాండవం సృష్టించడంతో 24 మంది మృతి చెందారు. 30 మంది బాలికలు గల్లంతైనట్టు సమాచారం. పోలీసులు, రెస్క్యూ సిబ్బంది గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. గ్వాడాలు పే నది ఉప్పొంగ ప్రవహిస్తుండడంతో లోతట్టు- ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఈ ప్రకృతి విపత్తులో ఇప్పటివరకు 24 మంది ప్రాణాలు కోల్పోగా.. మరో 20 మందికి పైగా బాలికలు గల్లంతయ్యారు. వీరికోసం రెస్క్యూ సిబ్బంది ముమ్మరంగా గాలిస్తున్నారు. వర్షాల కారణంగా హంట్ ప్రాంతంలోని గ్వాడాలుపే నది ఉప్పొంగి ప్రవహిస్తోంది. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. అనేక నివాసాలు నీట మునిగాయి. వీధుల్లోకి భారీగా వరద నీరు చేరింది. ఇప్పటి వరకు 24 మంది మృతి చెందినట్లు స్థానిక అధికారులు ధ్రువీకరించారు. వరదల్లో చిక్కుకున్న దాదాపు 200 మందికి పైగా ప్రజలను రక్షించారు. గ్వాడాలుపే నదీ తీరంలో ఉన్న ప్రముఖ క్రిస్టియన్ క్యాంప్‌లో వేసవి శిక్షణాశిబిరం నిర్వహిస్తున్నారు. ఈ క్యాంప్‌ను వరదలు ముంచెత్తడంతో ఇందులో దాదాపు 23-25 మంది బాలికలు గల్లంతైనట్లు అధికారులు వెల్లడించారు. దీంతో ఈ బాలికల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. వారి ఆచూకీ తెలియజేయాలంటూ సామాజిక మాధ్యమాల్లో ఫొటోలు షేర్ చేస్తున్నారు. మరోవైపు, బాలికల కోసం అధికారులు తీవ్రంగా గాలిస్తున్నారు. పడవలు, హెలికాప్టర్ల సాయంతో గాలింపు చర్యలు చేపట్టారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం

**అద్దె బస్సులు అందించిన మహిళా సంఘాలకు చెక్కులు**
**ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భట్టి**

**హైదరాబాద్,జూలై5(జై భీమ్ న్యూస్):**


అవకాశం ఉన్న ప్రతిచోట మహిళలకు ఆర్థిక భరోసా కల్పిస్తామని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. తమ ప్రభుత్వం మహిళా సంఘాలకు అండగా ఉంటుందని చెప్పారు. ప్రజాభవన్‌లో ఇందిరా మహిళా శక్తి సంబరాలు నిర్వహించారు. ఆర్టీసీకి అద్దె బస్సులు అందించిన మహిళా సంఘాలకు చెక్కులు పంపిణీ చేశారు. తొలి నెల అద్దె కింద రూ.1.49 కోట్లు- ఆయా సంఘాలకు.. మంత్రులు భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్, సీతక్క అందించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. మహిళలు వ్యాపారవేత్తలుగా రాణించేందుకు ప్రోత్సహిస్తున్నామన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నట్లు చెప్పారు. ఐదేళ్లలో వారికి రూ.లక్ష కోట్ల రుణాలు ఇవ్వాలనేది లక్ష్యమన్నారు. ఈ నెల 8న అన్ని మండలాల్లో ప్రభుత్వ కార్యక్రమాలపై చర్చించాలి. మహిళలకు ప్రభుత్వం కల్పిస్తున్న లబ్ధి గురించి చర్చించాలి. గ్రామాలు, మండలాల్లో మహిళా సమాఖ్య సమావేశాలు ఏర్పాటు- చేయాలి. ఈనెల 10 నుంచి 16 వరకు అసెంబ్లీ నియోజకవర్గాల్లో సమావేశాలు ఉంటాయి. వడ్డీ లేని రుణాల నగదును చెక్కుల రూపంలో అందిస్తాం. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సాయంపై ప్రజలకు వివరించాలని భట్టి విక్రమార్క తెలిపారు.

# వ్యవసాయంపై ఎక్కడ చర్చ పెట్టినా సిద్ధమే

**సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఈనెల 8న సిద్ధంగా ఉంటా**
**ఎవరు రైతులకు మేలు చేశారో...చేయలేదో తేలుస్తాం**
**ఈ చ్చకు కేసిఆర్ అవసరం లేదు...నేను చాలు**
**మిడియా సమావేశంలో రేవంత్‌కు కెటిఆర్ ప్రతిసవాల్**

**హైదరాబాద్,జూలై5(జై భీమ్ న్యూస్):**

వ్యవసాయంపై ఎక్కడ చర్చ పెట్టినా రావడానికి సిద్ధమని బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పార్టీ నేతలతో కలిసి ఆయన మాట్లాడారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఈనెల 8న సిద్ధంగా ఉంటానని, సీఎం రేవంత్‌రెడ్డి చర్చకు రావాలన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పాలనపై కేటీఆర్ ధ్వజమెత్తారు. రైతుల బాగుపై కాంగ్రెస్ పార్టీ నేతల మాటలు.. దయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉందని ఎద్దేవా చేశారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఎరువులు, విత్తనాల కోసం రైతులు క్యూలైన్లలో చెప్పులు పెట్టడమేనా అని ప్రశ్నించారు. కొత్త రాష్ట్రాన్ని కేంద్రం ఇబ్బందులు పెట్టినా కేసీఆర్ నిలబడ్డారని గుర్తు చేశారు. తెలంగాణను కోటి ఎకరాల మాగాణిగా మార్చిన ఘనత కేసీఆర్‌దేనని అన్నారు. నీటికి పల్లం ఎలా తెలుసో తెలంగాణ కు నీరు ఎవరు తీసుకు వచ్చారో అందరికి తెలుసు.. తెలంగాణ లో ఏ రైతును, ఎద్దును అడిగినా వ్యవసాయం పండుగ ఎవరు చేశారో చెప్తారు.. సీఎం నిన్న రంకెలు వేశాడు.. ఆయన సభ పెట్టాడంటే బూతులతోనే మాట్లాడతాడు.. మా పార్టీ తరుపున మీ సవాలు స్వీకరిస్తున్నాం.. ఎక్కడ చర్చ పెట్టినా వస్తాం.. మీకు కేసీఆర్ అవసరం లేదు.. మేము చాలు.. 72 గంటలు ఇస్తున్నాం.. మీరు ప్రిపేర్ అయి రండి.. సీఎంకు బేసిన్ లు తెలియదు బెండకాయలు తెలియదు.. సమైక్య రాష్ట్రంలో నీళ్లు ఇవ్వలేదు కాబట్టే తెలంగాణ ఉద్యమం పుట్టింది..సీఎం రేవంత్ రెడ్డి హయాంలో నీళ్లు ఆంధ్రకు, నిధులు ఢిల్లీకి, నియామకాలు ఆయన అనునాయులకు వచ్చాయని అంటూ విమర్శలు గుప్పించారు. ఇందిరమ్మ రాజ్యం గొప్పతనం తెలియాలి అంటే బట్టలు విప్పి కొడతాం అన్నారు.. బనకచర్ల ద్వారా మీ గురువు చంద్రబాబు తీసుకెళ్తుంటే మీ తీరు తెలంగాణ సమాజం చూస్తూనే ఉంది. బురద జల్లి తప్పించుకునే అలవాటు సీఎం కి ఉంది.. 8 వ తారీఖు 11 గంటలకు సోమజిగూడా ప్రెస్ క్లబ్ కు మేము వస్తాము.. మీరు రండి మీడియా ముందే చర్చిద్దాం.. కేసీఆర్ ప్రభుత్వం నాట్లు వచ్చినప్పుడు రైతు బంధు ఇచ్చేది... ఓట్లు వచ్చేముందు రైతు భరోసా ఇస్తుంది కాంగ్రెస్.. ఇప్పటి వరకు రైతులకు ఎకరానికి 19 వేలు ఎగ్గొట్టారు. అన్నదాతకు సున్నం పెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వం.. మందికి పుట్టిన బిడ్డలు నా బిడ్డలు అనడానికి సిగ్గు లేదా.. మేము ఇచ్చిన ఉద్యోగాలు మీరు ఇచ్చినట్లు- చెప్పుకుంటున్నారు.. అశోక్ నగర్ లో చర్చకు వస్తావా.. ఈ మూడు రోజులు మీకు టైం ఇస్తున్నాం.. అప్పటివరకు మీరు చెప్పకుంటే.. 8వ తేదీన మేము సోమజిగూడా ప్రెస్‌క్లబ్ లో సిద్ధం గా ఉంటాం.. మీలాగా మందబలంతో కాకుండా 10,15 మందితో వస్తాం.. ఈయన ఇచ్చే డబ్బులతో ఢిల్లీ టకీ టకీ అని మోగుతున్నాయి.. కాంగ్రెస్ ఎమ్మెల్యే చెప్పినట్లు- చంద్రబాబు కోవర్ట్ రేవంత్ రెడ్డినే.. ఆ ఎమ్మెల్యే చాలా కరెక్టు గా చెప్పాడు.. అలా చెప్పిన ఎమ్మెల్యేను అభినందిస్తున్నాను అని కేటీఆర్ తెలిపారు.




# అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన రామచంద్రరావు

**గజమాలతో సత్కరించిన బిజెపి అగ్రనేతలు**
**బిజెపి విధానాలు నచ్చని వారు పార్టీని వీడినా నష్టం లేదు**
**మీడియా సమావేశంలో కొత్త అధ్యక్షుడి స్పష్టీకరణ**

**హైదరాబాద్,జూలై5(జై భీమ్ న్యూస్):**

భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్.రామచందర్‌రావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కాషాయ నేతలు ఆయన్ను గజమాలతో సత్కరించారు. హైదరాబాద్ నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలను రామచందర్ రావుకు కిషన్ రెడ్డి అప్పగించారు. ఈ సందర్భంగా కొత్త అధ్యక్షుడికి బీజేపీ శ్రేణులు అభినందనలు తెలిపారు. బాధ్యతల స్వీకరణ అనంతరం రామచందర్ రావు మీడియాతో మాట్లాడుతూ.. సామాన్య కార్యకర్త స్థాయి నుంచి అధ్యక్షుడి వరకు రావడం బీజేపీలోనే సాధ్యమని.. ఇందుకు తన ఎన్నికే నిదర్శనమన్నారు. రాష్ట్రంలో బీజేపీ బలోపేతానికి స్పష్టమైన కార్యచరణతో ముందుకెళ్తామని చెప్పారు. రాష్ట్రంలో బీజేపీకి ఒక అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరుతామన్నారు. మోసపూరిత హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. కాంగ్రెస్ చేసిన రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో జరగలేదని ఆరోపించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదని తెలిసి ఇష్టమొచ్చినట్లు హామీలు ఎందుకు ఇచ్చారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులు ఉసురు తగులుతుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసమే రైతు భరోసా ఇచ్చారని ఆరోపించారు. రాష్ట్రంలో యూరియా కొరతపై దుష్ప్రచారం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. ఈ అంశంలో రాష్ట్ర ప్రభుత్వం రైతులను తప్పుదోవ పట్టిస్తుందని మండిపడ్డారు. కేంద్రం ఇచ్చిన యూరియాను రాష్ట్ర పాలకులు తినేశారా అని ఆరోపించారు. మోడీ, బీజేపీని తిట్టడమే కాంగ్రెస్ సామాజిన న్యాయ సభ ఉద్దేశమా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీ డీకే అరుణ, పలువురు సీనియర్ నేతలు పాల్గొన్నారు. అంతకుముందు తన నివాసం నుంచి ర్యాలీగా వచ్చిన రామచందర్‌రావు ఉస్మానియా వర్సిటీలోని సరస్వతీ దేవాలయంలో, చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ బీజేపీ విధానాలు నచ్చనివారు పార్టీని వీడినా నష్టం లేదంటూ వ్యాఖ్యానించారు. బీజేపీ విధానాలు, నిర్ణయాలు నచ్చక ఎవరు పార్టీని వీడినా నష్టం లేదని రామచంద్రావు అన్నారు. పార్టీని నమ్ముకున్నవారిని బీజేపీ ఎప్పుడూ మోసం చేయదని, అందుకు తానే ఉదాహరణ అని చెప్పారు. పార్టీ అభివృద్ధికి పని చేసిన వారందరికీ అవకాశాలు వస్తాయన్నారు. కాంగ్రెస్ పార్టీ దోపిడీకి తెలంగాణ అక్షయ పాత్రగా మారిందని బిజెపి తెలంగాణ అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు ఆరోపించారు. కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు కాంగ్రెస్ పార్టీ దోపిడీకి అక్షయపాత్రలుగా మారాయని వ్యాఖ్యానించారు. ఏడాదిన్నర కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఒక్క హామీని కూడా సమర్థంగా అమలు చేయలేకపోందని, ప్రజలకు ఏం సమాధానం చెబుతుందని ఆయన నిలదీశారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సభ సందర్భంగా రామచంద్రరావు స్పందిస్తూ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణలో 6 గ్యారంటీ- లు, 13 హామీలు అంటూ భారీగా హడావుడి చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు ఏ హామీని పూర్తిస్థాయిలో అమలు చేయలేకపోయిందని అన్నారు. కులగణన పేరిట బీసీలకు అన్యాయం చేసి, ముస్లింలను బీసీ కోటాలో చేర్చడమే కాంగ్రెస్ సామాజిక న్యాయమా అని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలు మళ్లీ మోసపోరని అన్నారు. కాంగ్రెస్ పార్టీ 70 ఏళ్ల పాలనలో వెనుకబడిన వర్గాల వారిని ఎన్నడూ ప్రధానమంత్రి గాని ముఖ్యమంత్రిగా చేయలేద ని విమర్శించారు.

# మంత్రి సీతక్కకు వచ్చిన మావోల లేఖ ఫేక్

**వరంగల్,జూలై5(జై భీమ్ న్యూస్):**

మంత్రి సీతక్కకు వార్నింగ్ ఇస్తూ వారం క్రితం మావోయిస్టులు విడుదల చేసిన లేఖ ఫేక్ అని తేలింది. ఇలాంటి లేఖ ఏదీ తాము రాయలేదని ఇప్పుడు మావో అధికార ప్రతినిధి పేరుతో ఓ లేఖ విడుదలయ్యింది. ఆ లేఖ మేం రాయలేదంటూ మరో లేఖ విడుదల చేయడంతో ఫేక లేఖ ఎవరిదన్నది ఇప్పుడు బయటపడాల్సి ఉంది. మంత్రి సీతక్కను హెచ్చరిస్తూ మావోయిస్టులు రిలీజ్ చేసిన లేఖపై మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి జగన్ క్లారిటీ- ఇచ్చారు. ఈ మేరకు ఒక అధికారిక పత్రికా ప్రకటన విడుదల చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) తెలంగాణ రాష్ట్ర కమిటీ- పేరుతో 26.06.2025న మంత్రి సీతక్కపై వచ్చిన తాము రాయలేదని.. మా పార్టీకీ, ఆ లేఖకు ఎలాంటి సంబంధం లేదని తాజా లేఖలో స్పష్టం చేశారు. అలాగే మావోయిస్టు రాష్ట్ర కార్యదర్శి బడే చొక్కారావ్ అలియాస్ లొంగుబాటులో వాస్తవం లేదని తెలిపారు.

# సంపాదకీయం

## ఆర్థిక వైఫల్యాలకు చికిత్స లేదా ?

బ్యాంకులకు లక్షల కోట్లు ఎగవేసిన మాల్యా, నీరవ్ మోడీ లాంటి వారంతా విదేశాల్లో ఎంజాయ్ చేస్తున్నారు. దేశంలోనే ఉన్న మరికొందరు ఎగవేతదారులు రాజకీయాలను అడ్డం పెట్టుకుని దర్జాగా బతికేస్తున్నారు. రాజకీయాల్లో ఉంటూ అవినీతికి పాల్పడుతున్న వారు పదవులు వెలగబెడుతున్నారు. రాష్ట్రాల వనరులను లూటీ చేసిన వారు,దేశ సంపదను లూటీ చేసిన వారు పదవులతో మనలను పాలిస్తున్నారు. రాజకీయ నాయకుల, వ్యాపారుల అవినీతి కారణంగా దేశ వనరులు దెబ్బతింటున్నాయి. ఖజానా ఖాళీ అవుతోంది. వారి జీత భత్యాలు, వారి విలాసాల కారణంగా లక్షల కోట్లు ఏటా వృధా అవుతున్నాయి. ప్రజాస్వామ్యంలో రాజకీయ నాయకులను మేపడానికి అవుతున్న లెక్కలు చూస్తే ఆశ్చర్యం కలగమానదు. అధికారం, దర్పం అనుభవించడానికే చాలామంది రాజకీయాల్లో ఆసక్తి చూపుతున్నారు. కానీ సామాన్యులు, ఓట్లేసిన వారు మాత్రం అడుక్కునే పరిస్థితి కల్పించి వారికి బిచ్చమేస్తున్నారు. కిలోరూపాయి బియ్యం, పెన్షన్ల పందేరాలతో పాలనను చేస్తున్నట్లు భ్రమింప చేస్తున్నారు. అవినీతి, అక్రమాల కట్టడి చేయడంలో పాలకులు పూర్తిగా విఫలం అవుతున్నారు. అనేక అక్రమాలు వెలుగుచూస్తున్నా..అరికట్టడంలో విఫలం అవుతున్నారు. అత్యాచారాలు, హత్యలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా ఇంటర్నెట్ అందుబాటులోకి వచ్చాక అశ్లీలత పెరిగిపోయింది. అశ్లీల వెబ్‌సైట్లను అరికట్టడం లేదు. పాన్,గుట్కా, మందులకు సంబంధించి ప్రకటనలు యదేచ్ఛగా టీవీల్లో వచ్చేస్తున్నాయి. అశ్లీల ప్రకటనలు కూడా యువతను పెడదారి పట్టిస్తున్నాయి. ఇవన్నీ ఒక ఎత్తయితే ఇటీవలి కాలం వరకు లోన్ యాప్ వాళ్లు చేసిన హింసాకాండ అంతా ఇంతాకాదు. వడ్డీలతో డబ్బులు సంపాదించాలనుకున్న వారు ఇలా ఏర్పాటు చేసి ప్రజలను పీల్చిపిప్పి చేస్తున్న తీరును చూశాం. ఇక దేశంలో విరవిగా రుణాలు ఇచ్చి, ఉపాధిరంగాలను ప్రోత్సహిస్తే యువత సమస్య తీరేది. నిరుద్యోగు లకు ఉపాధి దక్కేది. భారతీయ బ్యాంకులు సామాన్యులకు రుణాలు ఇవ్వండంలో ఎంత కఠినంగా ఉంటున్నాయో వేరుగా చెప్పనక్కర లేదు. సూటుబూటు వేసుకుని వచ్చే వారికి అప్పనంగా వేలకోట్లు కట్టబెట్టి రుణాలు ఇస్తున్న బ్యాంకులు.. సామాన్యులకు మాత్రం లక్ష ఇవాలంటే సవాలక్ష కొర్రీలు పెడుతున్నాయి. మాల్యా, నీరవ్ మోడీ లాంటి వారు ఇలాగే బ్యాంకులకు వేలకోట్లు ఎగవేసి విదేశాల్లో ఎంజాయ్ చేస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ 11 ఏళ్ల పాలనలో వీరిని పట్టుకుని తీసుకుని రావడంలో పూర్తిగా విఫలం అయ్యారు. నిజానికి మన బ్యాంకులు సులభంగా పేద, మధ్య తరగతి ప్రజలకు రుణాలు ఇచ్చినట్లయితే ఉపాధి రంగం బలపడేది. పెట్టుబడుల కోసం విదేశాల చుట్టూ తిరగాల్సిన అవసరం వచ్చేది కాదు. లక్షల కోట్లు ఎగవేసిన మాల్యా, నీరవ్ మోడీ లాంటి వారిని ఏమీ చేయలేక బ్యాక్లరు చేతులెత్తేస్తు న్నారు. రాయపాటి సాంబశివరావు లాంటి రాజకీయవేత్తలు వందల కోట్లు ఎగవేసినా కిమ్మనరు. నిజానికి ఏళ్లతరబడి బ్యాంకుల్లో అకౌంట్లు పెట్టి నడుపుతున్న సామాన్యుల అవసరాలను గుర్తించడంలో బ్యాంకులు పూర్తిగా విఫలమయ్యాయని చెప్పాలి. ప్రధాని ప్రవేశ పెట్టిన రుణ పథకాలు కూడా సామాన్యులందరికీ అందడం లేదు. అలాగే ప్రజలు కూడా ఇచ్చిన రుణాలు చెల్లించాలన్న శ్రద్ధ కనబర్చకపోవడం కూడా ప్రధాన కారణంగా చూడాలి. రుణమిస్తే ఎగవేయవచ్చన్న ఆలోచన కూడా ప్రజల్లో బాగా బలపడిపోయింది. అందుకే ప్రైవేట్ వ్యక్తులు, సంస్థలు ప్రజల అవసరాలను గుర్తించి వారిని లోబర్చుకుంటున్నారు. రుణాల పేరుతో వారిని జలగల్లా పీలుస్తున్నారు. ఎటువంటి ష్యూరిటీ లేకుండా... మన గురించి తెలియకుండా.. కనీసం ముఖం చూడకుండా లోన్ ఇస్తామంటే ఎవరు కాదంటారు? అవసరం ఉన్నా లేకున్నా తీసుకుంటారు! కానీ, ఆ తరువాతే అసలు సినిమా మొదలవుతుంది. ఫోన్లలోనే బెదిరింపులు, వేధింపులు వస్తుంటాయి. అప్పుల యాప్‌ల వలలో చిక్కుకున్నట్లే! అసలుకు ఎన్నో రెట్లు వడ్డీ కట్టిన వారు కొందరయితే... డబ్బులు కట్టలేక... పరువు పోతోందనే ఆవేదనతో ఆత్మహత్మలు చేసుకుంటున్న వారు మరికొందరు! దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల ప్రజలు అప్పుల యాప్‌ల బారిన పడ్డారని.. పెరుగుతన్న బాధితులు సంఖ్యను బట్టి అర్థం చేసుకోవచ్చు. కరోనా కారణంగా చాలామంది ఉద్యోగాలు పోయి..ఉపాధి కూలిపోయి...చేతుల్లో డబ్బులు లేక ఇలాంటి యాప్‌లను ఆశ్రయించరు.చేస్తున్న ఉద్యోగాలు ఊడిపోవడంతో... అప్పు ఇచ్చే వారికోసం చాలామంది ఎదురు చూస్తున్నారు. సరిగ్గా ఇలాంటి వారినే అప్పుల యాప్‌లు వలలో వేసుకుంటున్నాయి. ష్యూరిటీలేదంటూనే... నిబంధనల్లో భాగంగా ఫోన్‌లోని కాంటాక్ట్స్ మొత్తం 'యాక్సెస్' తీసుకుంటాయి. అలా తమ వలలో చిక్కుకున్న వారిని వడ్డీ మీద వడ్డీ లాగుతారు. కట్టలేని పరిస్థితి వస్తే... ఫోన్లు చేసి వేధిస్తారు. బెదిరిస్తారు. అప్పు తీసుకున్న వారి ఫోన్లలోని కాంటాక్ట్స్‌కు మెసేజ్‌లు పంపిస్తారు. జాతీయ బ్యాంకుల అండ లేకపోవడంతో రుణ యాప్ నుంచి అప్పు తీసుకుని... ఎంతోమంది ఊబిలో కూరుకు పోతున్నారు. హైదరాబాద్, బెంగళూరు, ముంబై, చెన్నై లాంటి నగరాలు కేంద్రంగా ఎన్నెన్నో యాప్‌లు పుట్టుకొస్తు న్నాయి. ఈ యాప్‌లు... చైనాకు చెందినవిగా పోలీసులు చెబుతున్నారు. కొందరు దేశంలోని నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్‌తో ఒప్పందం కుదుర్చుకుని, రుణాలిస్తున్నట్లు సైబర్ పోలీసులు అనుమానిస్తున్నారు. మరి కొందరు ఆర్బీఐ మార్గదర్శకాలను పట్టించుకోకుండా అధిక వడ్డీలు వసూలు చేస్తూ వేధింపులకు పాల్పడుతున్నారు. ఇలాంటి వాటిని అరికట్టడమే గాకుండా బ్యాంకుల రుణ పద్దతిని ప్రజల అవసరాలకు అనుగుణంగా మార్చాలి. బ్యాంకులు ప్రజల డబ్బుతో పెద్దలకు దోచిపెట్టడం గాకుండా బతికేందుకు అసవరమైన విధంగా రుణాలు ఇవ్వగలగాలి.

## యదగిరిగుట్టలో వైభవంగా గిరి ప్రదక్షిణ

**స్వాతి నక్షత్రం సందర్భంగా నిర్వహణ**

**యాదగరిగుట్ట,జూలై5(జై భీమ్ న్యూస్):**

తెలంగాణలో ప్రసిద్ధి చెందిన యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో శనివారం వందలాది మందిభక్తులు గిరిప్రదక్షిణం సాగించారు. నమో నారసింహా అంటూ ఉత్సాహంగా గిరిప్రదక్షిణలో పాల్గొన్నారు. శ్రీనరసింహస్వామి జన్మనక్షత్రం స్వాతి సందర్భంగా శనివారం ఉదయం గిరి ప్రదక్షిణ జరిగింది. భక్తుల జయజయ ధ్వానాల మధ్య గిరి ప్రదక్షిణ కార్యక్రమం వైభవంగా జరిగింది. తొలుత వైకుంఠ ద్వారం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం.. కొండ చుట్టూ తిరిగారు. ప్రత్యేక ఆరాధనలో భాగంగా స్వాతి నక్షత్రం సందర్భంగా గర్భాలయంలోని మూలవరులకు అష్టోత్తర శత ఘటాభిషేకం నిర్వహించారు. స్వామివారి జన్మనక్షత్రం సందర్భంగా శ్రీవేంకటేశ్వర అన్నమాచార్య సేవా ట్రస్ట్ బృందం ప్రదర్శించిన భరత నాట్యం ఆకట్టుకుంది. ఆధ్యాత్మిక చింతనతో క్షేత్ర సందర్శనకు వచ్చే భక్తులకు మానసిక ఉల్లాసం అందించే లక్ష్యంగా దేవస్థానం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. అనంతరం భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. శనివారం కావడంతో గుట్టైన భక్తుల కోలాహలం కనిపించింది.

# స్నాతకోత్సవాన్ని సక్సెస్ చేసుకోవాలి





**అభివృద్ధికి ఆద్యుడు వీసీ ప్రతాపరెడ్డి**
**సమస్యల విశ్వవిద్యాలయాన్ని సాంకేతిక పరిజ్ఞానంతో ముందుకు నడిపిస్తున్నారు**
**అభివృద్ధి చెందిన మేధావులు వీసి రిజిస్ట్రార్లను భదునాం చేయాలని చూస్తున్నారు ?**
**విద్యార్థుల పోరాటాలు నేటికీ కొత్తెంకాదు**
**సమస్యలపై పోరాడాల్సిన సంఘాలు రాజకీయ మెప్పుకోసం ఆరాటపడుతున్నారా ?**
**వీసీ ప్రతాప్ రెడ్డి వ్యక్తిగత స్వార్థానికి మైళ్ళ దూరంలో ఉంటున్నారు**
**సాంకేతికంగా జరుగుతున్న కేయూ అభివృద్ధి చదువుకున్న సార్లకే అర్థం కావడం లేదు**
**విద్యార్థులను వీసి రిజిస్ట్రార్‌ల పైకి ఉసిగొలుపుతే వచ్చే వ్యక్తిగత లాభం ఏమిటి ?**
**వచ్చే ఆరు నెలల్లో విశ్వవిద్యాలయ అభివృద్ధి కండ్లకు అద్దినట్టు కనబడబోతుంది**
**హాస్టల్స్ నిర్మాణం.. నూతన భవన నిర్మాణాలతో హొరెత్తనున్న కేయూ అభివృద్ధి**
**పది సంవత్సరాలుగా పెండింగులో ఉన్న పరిశోధన ప్రాజెక్టులకు మోక్షం వచ్చింది.**
**త్వరలోపరిశోధక విద్యార్థుల ఫీజులు తగ్గించబోతున్నారు.?**

**కేయూ క్యాంపస్, జై భీమ్ న్యూస్ :**

కాకతీయ విశ్వవిద్యాలయంలో వీసీ ఆచార్య ప్రతాపరెడ్డి కొనసాగిస్తున్న సాంకేతిక పరమైన అభివృద్ధిని విశ్వవిద్యాలయ మేధావులకు అర్థం కాని రీతిలో ముందుకు తీసుకెళ్తున్నారని విశ్వవిద్యాల సమాజం భావిస్తుంది.అందులో ప్రధానంగా అవినీతిని పూర్తిగా నిర్మూలించడం కోసం కఠినమైన చర్యలు చేపట్టే విధంగా అధ్యయన పరమైన విచారణ కమిటీలు వేస్తుండటం నిదర్శనంగా మారింది. కాకతీయ విశ్వవిద్యాలయంలో కొనసాగుతున్న ప్రధానమైన ప్రతి సమస్యలను ముందస్తు దూర దృష్టితో సమస్యలు తలెత్తకుండా ఉండడం కోసం పాలకమండలి సమావేశంలో ప్రతిపాదిస్తూ ఆమోదింప చేస్తుండడం తన ఉన్నతమైన ఆలోచనలకు నిదర్శనం.గతంలో పాలకమండలి సమావేశంలో అనుమతులు పొందని, ఆమోదం పొందిన సమస్యలు కాకతీయ విశ్వవిద్యాలయాన్ని నేటికీ పట్టిపీడిస్తుండగా భవిష్యత్తులో అలాంటి ఇబ్బందులు తలెత్తకూడదనే దూరదృష్టిని ప్రదర్శిస్తున్న వీసి ప్రతాపరెడ్డి ముందుచూపు పాలనను కొనసాగించుటకు నూతన మార్గాలను సిద్ధ పరుస్తుండడం అమోఘం.గత పది సంవత్సరాలుగా కాకతీయ విశ్వవిద్యాలయ ఆచార్యులను పట్టిపీడిస్తూ ఊరిస్తున్న పరిశోధనా ప్రాజెక్టులను పునర్నిర్మాణాన్ని ఒక్క దెబ్బతో ఛేదించి "రూసా"కు సంబంధించిన నిధులను 31 కోట్లను మంజూరు చేయించడంతో పాటు విశ్వవిద్యాలయంలో అర్హత కలిగిన ఆచార్యులకు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడానికి ప్రాజెక్టు పరిశోధనలు కేటాయించి కొనసాగిస్తున్నారు.కాకతీయ విశ్వవిద్యాలయ బ్లాక్ గ్రాండ్ ను 10 కోట్లకు పెంచి విశ్వవిద్యాలయ జీతభత్యాలకు డోకా లేకుండా చేయడంలో ఆచార్య ప్రతాపుడు ప్రతిభను కనబరిచాడు.నూతన పరిపాలన అధికారులను నియమించడంలో వ్యక్తిగత విమర్శలు ఎదుర్కొన్నప్పటికీ పరిపాలన అభివృద్ధి దృష్ట్యా రిజిస్ట్రార్ ప్రిన్సిపాల్ ఇతరత్రా అధికారులను సామాజిక కోణంలో నియమించారని విశ్వవిద్యాలయ సమాజం అభినందిస్తుంది.కాకతీయ విశ్వవిద్యాలయం పరిధిలోని అన్ని కళాశాలల అనుమతులలో అనేక రకాలుగా అవకతవకలకు పాల్పడ్డారని అభియోగాలు అభినందన పాలైన తరుణంలో ఆచార్య ప్రతాపరెడ్డి గతంలో కన్నా మెరుగైన పాలనను అందించడం కోసం కృషి చేస్తున్నారనిపరిపాలన అనుమతులను పకడ్బందీగా కొనసాగించుటకు ప్రత్యేక ప్రణాళికలు ఏర్పాటు చేశారు.ఒకవైపు స్నాతకోత్సవ విజయాన్ని విశ్వవిద్యాలయ సమాజానికి అంకితం చేయాలని పరిపాలన అధికారులతో క్షేత్రస్థాయి సమావేశాలు నిర్వహిస్తూ సమస్యల ఇబ్బందులను ఎదుర్కొంటున్న విద్యార్థి సంఘాలను సైతం ప్రత్యక్ష సమావేశాలతో ముఖాముఖి చర్చలు ఏర్పాటు చేయడం తన అధికార నిజాయితీని వెలుగులోకి తెస్తుంది.అవినీతిని అక్రమాలను ఏమాత్రం సహించని ఆచార్య ప్రతాపరెడ్డి వాటికి భిన్నమైన కోణంలో గతంలో అవినీతి అక్రమాలకు పాల్పడిన అధికారులు అసాంఘిక శక్తులు కొంతమంది విద్యార్థి సంఘాలను వీసీ ప్రతాపరెడ్డి పైకి ఉసిగొల్పుతుండడం వాళ్ల వాళ్ల వ్యక్తిగత అవినీతి అక్రమాల స్వార్థాన్ని వీసి ప్రతాప్ రెడ్డి నియంత్రిస్తున్నారని కోపం తెచ్చుకోవడమే కారణంల అనిపిస్తుంది. భూముల విషయానికి వస్తే ఇప్పటివరకు పరిపాలనపై దృష్టి సారించిన వీసి ప్రతాపరెడ్డి కేయూ ఉన్నతాధికారులైన రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం ప్రిన్సిపాల్ ఆచార్య మనోహర్ లాంటి సీనియర్ అధికారులతో భూముల కబ్జాలకు శాశ్వత పరిష్కార మార్గాన్ని ఏర్పాటు చేయడం కోసం గతంలోని భూములకు సంబంధించిన కమిటీ నివేదికలను డివో ఆచార్య వాసుదేవ రెడ్డి సమక్షంలో క్షుణ్ణంగా పరిశీలించే వేటను కొనసాగిస్తున్నారు.గతంలో 1980 సంవత్సరంలో కాకతీయ కెనాల్ నిర్మాణానికి పీజీ సెంటర్ భూమిని కేటాయించడం జరిగింది.సిఆర్పిఎఫ్ 57 బెటాలియన్ క్యాంప్ నిర్మాణానికి కోసం ఒక ఎకరం 38 గుంటలను కేటాయించడం జరిగినది. ఈ విధంగా పరిశీలించుకుంటూ పోతే కేయూ బాల్యమిత్ర పోలీస్ స్టేషన్.కేయూ రేడియో స్టేషన్కు.కేయూ ఎలక్ట్రిసిటీ సబ్ స్టేషన్. కేయూ ఎస్బిఐ బ్యాంక్. కేయూ క్రాస్ నుండి డబ్బాల క్రాస్ వరకు 100 ఫీట్ రోడ్డు గాను సుమారుగా 5 ఎకరాల 19గుంటలు. ప్రస్తుతం కేయూ క్రాస్ నుండి భీమారం దుర్గామాత గుడి వరకు మరికొంత స్థలం 150 ఫీట్ల రోడ్డు నిర్మాణం కొరకు పోవాల్సి ఉండగా. కేయూ గ్రౌండ్స్ పక్కన సుమారు 8 ఎకరాల స్థలం చెట్ల నిర్మాణం కోసం కేటాయించారు. డివో కార్యాలయం పక్కన గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పార్కు నిర్మాణం కొరకు రుద్రమాంబ ఫిల్టర్ బెడ్ కోసం 32 ఎకరాల భూమిని కేటాయించడం జరిగినది.దుర్గామాత టెంపుల్ ప్రాంతం ముందు సోషల్ వెల్ఫేర్ బాలికల స్కూల్ నిర్మాణం కొరకు స్థలం కేటాయించడం జరిగింది.కొత్తగూడెం మైనింగ్ కళాశాలలో గల 350 ఎకరాల విస్తీర్ణం భూమికి 50 ఎకరాల స్థలాన్ని మెడికల్ కాలేజ్ నిర్మాణానికి 25 ఎకరాల స్థలాన్ని కలెక్టర్ కార్యాలయం నిర్మాణానికి మరో 50 ఎకరాల స్థలాన్ని పోలీస్ హెడ్ క్వార్టర్స్ స్థాపన కొరకు విశ్వవిద్యాలయ అనుమతులు లేకుండా గత ప్రభుత్వం అధికారికంగా తీసుకొనగా ఒక విద్యార్థి సంఘ నాయకుడు కనీసం వ్యతిరేకించిన దాఖలాలు లేకపోగా.పైగా కేయూ లస్కర్ సింగారం శివారులోని పోలీస్ వ్యవస్థ అనాధికారికంగా కబ్జాలో కొనసాగిస్తున్న స్థలంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అధికారిక నిర్మాణం కొరకు స్థల సేకరణ జరుగుతుండగా కేయూసి భూమిని కేటాయించడాన్ని విద్యార్థి సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తూ వారం రోజులపాటుగా భయంకరమైన ఉద్యమాలతో కేయూ పరిపాలన భవనాన్ని ముట్టడిస్తూ అట్టి స్థలాన్ని కేటాయించకుండా పాలకమండలి సమావేశంలో ఆమోదించిన నిర్ణయాన్ని సహా వెనక్కి తీసుకోవాలని విపరీతమైన ఉద్యమాలు చేస్తున్నారు.అందులో భాగంగానే సోమవారం ఏర్పాటుచేసిన విద్యార్థుల సమావేశంలో కేయూ విసి రిజిస్ట్రార్ లపై విద్యార్థి సంఘాల నేతలు విరుచుకుపడుతూ వ్యతిరేక స్వరాన్ని లేవనెత్తారు.మైనింగ్ ఇంజనీరింగ్ కళాశాలను యూనివర్సిటీగా మార్చిన ఘనత ముమ్మాటికి వీసీ ప్రతాపరెడ్డిదే.సచివాలయ కార్యాలయం చుట్టూ వందలసార్లు తిరుగుతూ విశ్వవిద్యాలయ అభివృద్ధి సంక్షేమం కోసం నిధులు రాబట్టడం కోసం చేయుచున్న ప్రయత్నం తన స్థాయిని తగ్గించుకొని వ్యక్తిగత స్వార్థాన్ని విడమర్చి కేయూ అభివృద్ధిని ఎవరికి అర్థం కాని రీతిలో అభివృద్ధి వైపు ముందుకు నడిపించాలని ముమ్మర ప్రయత్నాలు చేస్తున్న ఆచార్య ప్రతాపుని ప్రయత్నాలు భవిష్యత్తు తరాలను దృష్టిలో పెట్టుకొని మాత్రమే ఉంటున్నాయి తప్ప ఉన్న పాటుగా అది మేధావులు కూడా అర్థం కాకుండా పోతుండడం అనాలోచితంగా భావించాల్సి ఉంటుంది.కాకతీయ విశ్వవిద్యాలయంలో ఏకంగా నాలుగు హాస్టల్ నూతన భవనాలు ఏర్పాటు చేయడం కోసం వీసీ రిజిస్ట్రార్లు వ్యక్తిగత పరిచయాల సహకారంతో ప్రభుత్వ ఉన్నత అధికారులను మెప్పించి నిధులు తెప్పిస్తున్నారు.దానితోపాటు మహిళా ఇంజనీరింగ్ కళాశాల కోసం ప్రత్యేక భవన నిర్మాణం ఏర్పాటు చేస్తున్నారు.(రెండు ఎస్టీ హాస్టల్స్ )రెండు ఇంజనీరింగ్ కళాశాలలకు చరో హాస్టల్ నిర్మాణం దాల్చబోతుంది.ఈ సందర్భంలో సోమవారం ఏర్పాటు చేసిన పాత్రికేయ సమావేశంలో స్నాతకోత్సవాన్ని విజయవంతం చేయడం కోసం విశ్వవిద్యాలయంలో అన్ని వర్గాలు ఏకీకృత మనసుతో సహకరించాలని వీసీ, రిజిస్ట్రార్లు ,ప్రిన్సిపాల్, ప్రత్యేక ప్రకటనలతో కోరినారు.

– బండారి సుమన్ జై భీమ్ కేయూ.....
హన్మకొండ ఇంచార్జ్

# వారసత్వ ఆస్తి కేసులో సైఫ్‌కు చుక్కెదురు

**ఎనిమీ ప్రాపర్టీపై వేసిన కేసు కొట్టివేత**

**భోపాల్,జూలై5(జై భీమ్ న్యూస్):**

దివంగత క్రికెటర్ పటౌడీ కుమారుడు బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌కు మధ్యప్రదేశ్ హైకోర్టులో చుక్కెదురైంది. మధ్యప్రదేశ్‌లోని తన పూర్వీకుల ఆస్తులను ఎనిమీ ప్రాపర్టీగా పేర్కొనాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని సవాలు చేస్తూ సైఫ్ అలీఖాన్ దాఖలు చేసిన పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టి వేసింది. ఈ ఆస్తికి సంబంధించి ప్రభుత్వానికి హక్కులు సంక్రమిస్తాయి. ఎనిమీ ప్రాపర్టీ కింది ఇవి దఖలు పడ్డాయి. దీనిని సవాల్ చేస్తూ వేసిన పిటిషన్ తిరస్కరణకు గురయ్యింది. సైఫ్ కుటుంబానికి చెందిన రూ.15వేల కోట్ల ఆస్తులను ఎనిమీ ప్రాపర్టీగా నిర్ణయిస్తూ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. అంతేకాకుండా ఈ విషయంపై మరోసారి విచారణ జరపాలని, ఏడాదిలోగా తుది నిర్ణయం తీసుకోవాలని ట్రయల్ కోర్టును ఆదేశించింది. తాజా పరిణామంతో ఆ ఆస్తుల యాజమాన్య హక్కులపై సందిగ్ధం నెలకొంది. భోపాల్‌లో సైఫ్ కుటు-ంబానికి అతడి నాన్నమ్మ సాజిదా సుల్తాన్ నుంచి పలు విలాసవంతమైన భవంతులు వారసత్వంగా వచ్చాయి. భోపాల్ చివరి నవాబు హమీదుల్లా ఖాన్ కుమార్తె సాజిదా. ఆయన పెద్ద కుమార్తె అబీదా సుల్తాన్ దేశ విభజన నేపథ్యంలో 1950లో పాకిస్థాన్‌కు వలస వెళ్లారు. సాజిదా ఇక్కడే నివసిస్తూ పటౌడీ నవాబు అయిన ఇఫ్తిఖర్ అలీఖాన్(సైఫ్ తా)ను వివాహమాడారు. సాజిదాకు ఆమె తండ్రి నుంచి వారసత్వంగా వచ్చిన ఆస్తులు కాలక్రమంలో ఆమె వారసులైన సైఫ్ కుటు-ంబానికి దక్కాయి. అయితే హమీదుల్లాకు చట్టబద్ధ వారసురాలు అబీదా మాత్రమే అని, ఆమె పాక్‌కు వలస వెళ్లినందువల్ల ఎనిమీ యాక్ట్ ప్రకారం ఆ ఆస్తులను కాందిశీకుల ఆస్తులుగా



గుర్తిస్తున్నట్లు కస్టోడియన్ ఆఫ్ ఎనిమీ ప్రాపర్టీ కార్యాలయం 2015లో ప్రకటించింది. దీన్ని సవాలు చేస్తూ సైఫ్ కుటుంబసభ్యులు మధ్యప్రదేశ్ హైకోర్టులో పిటిషన్ వేశారు. తాజాగా దీనిని కోర్టు తిరస్కరించడంతో ఇక ఆశలు వదులుకోవాల్సిందే.

జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా
Jai Bheem TV STRUGGLE FOR JUSTICE
సామాన్యుడి ఆయుధంగా

# 31మంది మందుబాబులకు జైలు శిక్ష

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

మద్యం సేవించి వాహనం నడపడం ద్వారా గత వారంలో 31 మంది వాహనదారులు జైలు శిక్ష అనుభవించారని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వానదారులు మద్యం సేవించి వాహనం నడపడం ద్వారా పత్యక్షంగాని, పరోక్షంగాని రోడ్డు ప్రమాదాలకు ప్రధానకారకులు కావడంతో కొన్ని సందర్భల్లో సదరు మద్యం సేవించి వాహనదారుడు సైతం రోడ్డు ప్రమాదాలకు గురై మృత్యువాత పడుతున్నారు. తద్వారా ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. ఇది దృష్టిలో వుంచుకోని వరంగల్ పోలీస్ కమిషనరేట్ మద్యం సేవించి వాహనదారుల వలన కలిగే రోడ్డు ప్రమాదాల నివారణకై వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతోంది. ఇందులో భాగం వరంగల్ ట్రైసిటి పరిధిలో ట్రాఫిక్ మరియు లా అండ్ ఆర్డర్ పోలీసులు నిరంతరం డ్రంక్ అండ్ డ్రైవ్ తనీఖీలు చేపట్టడం జరుగుతుందని. అలాగే గ్రామీణా ప్రాంతాల్లోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనీఖీలు నిర్వహించబడుతున్నాయి. ప్రధానం వరంగల్ ట్రై పరిధిలో ట్రాఫిక్ పోలీసులు చేపట్టే డ్రంక్ అండ్ డ్రైవ్ తనీఖీల్లో పట్టుబడిన వాహనదారులకు ముందుగా కమిషనరేట్ కార్యాలయములోని ట్రాఫిక్ ట్రైనింగ్ సెంటర్ వాహనదారుల కుటుంబ సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించిన అనంతరం కోర్టులో న్యాయమూర్తి ఎదుట పర్చడం ద్వారా వాహనదారులకు కోర్టులో జైలు శిక్ష లేదా జరిమానా విధించడం జరుగుతుందని. వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో గత నెల 28వ తేది నిన్నటి రోజు వరకు వారం ట్రైసిటి ట్రాఫిక్ పోలీసులు ముమ్మరంగా జరిపిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనీఖీల్లో మొత్తం 376 కేసులు నమోదు కాగా, ఇందులో 31 మందికి వాహనదారులకు జైలు శిక్ష విధిస్తూ కోర్టు తీర్పు ఇవ్వగా, 3లక్షల 83వేల రూపాయలు వాహనదారులపై ఫైన్ రూపంలో కోర్టులో జరిమానాలు చెల్లించారని పోలీస్ కమిషనర్ వెల్లడిరచారు. నమోదైన కేసుల్లో అత్యధికంగా హన్మకొండ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో 138 కేసులు నమోదు కాగా ఇందులో 10 మందికి జైలు శిక్ష పడగా, 96వేల ఎనిమిది వందల రూపాయల్లో వాహనదారులు కోర్టులో జరిమానా చెల్లించారు. ఇదే రీతిలో వరంగల్ పరిధిలో 134కేసులో 15మంది కి జైలు శిక్ష, 1లక్ష 77వేల ఒక వంద రూపాయల జరిమానా, కాజీపేట పరిధిలో మొత్తం 104 కేసులు నమోదు కాగా ఇందులో అరుగురికి జైలు శిక్ష పడగా, మిగితా కేసుల్లో మొత్తం ఒక లక్ష 9వేల వందల రూపాయలు జరిమానా చెల్లించారని పోలీస్ కమిషనర్ వెల్లడించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ వాహన దారులకు సూచన చేస్తూ మీ కుటుంబాన్ని దృష్టిలో వుంచుకోని వాహనదారులు మద్యం సేవించి వాహనం నడపవద్దని, మీరు చేసే తప్పిదాలతో ఇతరులు కూడా ప్రాణాలు కోల్పోయినవారు కొందరైతే మరి కొందరు ఆంగవైకల్యంగా జీవితాలను కొనసాగిస్తూన్నారని. ఇకన్కైన వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపవద్దని. వాహనదారులు మీ గమ్యానికి సురక్షితంగా చేరుకోవడమే వరంగల్ కమిషనరేట్ పోలీసుల ప్రధాన లక్ష్యమని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు.



# బాధ్యతాయుతంగా ప్రజలకు సేవలందించాలి

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**



**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

ప్రజలకు బాధ్యతాయుతంగా సేవలందిస్తే సమాజంలో పోలీసుల పట్ల గౌరవ మర్యాదలు పెరుగుతాయని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేశారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఏ. ఎస్. ఐ లుగా పదోన్నతి పొందిన పి. శ్యాం సుందర్, ఎస్. ప్రభాకర్, టి. కట్టస్వామి, వి. శంకర్, ఏ. అర్జున్ లు శనివారం వరంగల్ పోలీస్ కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుష్టాలు అందజేశారు. ఈ సందర్భంగా కు పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా పదోన్నతి పొందిన అధికారుల భుజాలపై నక్షత్రాలను అలంకరించి అభినందనలు తెలియజేసారు అనంతరం సీపీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు పోలీసుల పట్ల భరోసా నమ్మకాన్ని కలిగించడంతో పాటు, నిరుపేద ప్రజలకు పోలీస్ అధికారులు అండగా నిలవాలని ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ పదోన్నతి పొందిన ఏఎస్ఐలకు సూచించారు.

# జీఏంపీఎస్ హనుమకొండ జిల్లా సహాయ కార్యదర్శిగా చిన్నరాజు

**ఐనవోలు, (జై భీమ్ న్యూస్)**



హనుమకొండ జిల్లా గొర్రెల మేకల పెంపకార్ల సంఘం మూడవ మహాసభ కార్యక్రమంలో నూతన కమిటీ రాష్ట్ర కార్యదర్శి ఉడుత రవీందర్ ఆధ్వర్యంలో ఐనవోలు మండలానికి చెందిన నల్లబెట్ట చిన్న రాజు యాదవ్ హనుమకొండ జిల్లా సహాయ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలియజేసి వారు ఈ పదవికి అన్ని విధానంగా సంఘానికి తనవంతుగా సేవలు అందిస్తానని తెలిపారు.

# మెరుగైన వైద్య సేవలను అందించాలి

**జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**



పరకాల సామాజిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే పేషెంట్స్ కు మెరుగైన వైద్య సేవలు అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా పరకాల లోని సామాజిక ఆరోగ్య కేంద్రం (సి.హెచ్.సి)ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. సామాజిక ఆరోగ్య కేంద్రంలో టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా క్షయ వ్యాధి కేసుల గుర్తింపు, ఓపీ సేవలు, చికిత్సకు అందుబాటులో ఉన్న మందులు, ఎక్స్ రే పనితీరును గురించి సీహెచ్సీ సూపరింటెండెంట్ డాక్టర్ గౌతమ్ చౌహాన్, వైద్యులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఓపి వివరాలు నమోదు చేసిన రికార్డుతో పాటు ఫార్మసీని తనిఖీ చేశారు. అదేవిధంగా గర్భిణులకు అందిస్తున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రంలోని ఇతర విభాగాలను పరిశీలించారు. ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవల గురించి వైద్యులు, సిబ్బందికి జిల్లా కలెక్టర్ పలు సూచనలు చేశారు. అనంతరం మీడియా ప్రతినిధులు అడిగిన పలు ప్రశ్నలకు జిల్లా కలెక్టర్ సమాధానమిచ్చారు. సామాజిక ఆరోగ్య కేంద్రంలో టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా స్క్రీనింగ్ ఎలా చేస్తున్నారని పరిశీలించినట్లు తెలిపారు. ఓపి పేషంట్ల నమోదు, ఆరోగ్య కేంద్రం నిర్వహణ, మందులకు సంబంధించిన రికార్డులను పరిశీలించినట్లు చెప్పారు. ఆరోగ్య కేంద్రంలో చిన్నచిన్న లోపాలను సవరించుకోవాలని సూచించినట్లు పేర్కొన్నారు. ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు మెరుగ్గా ఉన్నాయని అన్నారు. వారం రోజుల్లో మరోసారి ఆరోగ్య కేంద్రం సందర్శనకు రానున్నట్లు పేర్కొన్నారు. అనంతరం పరకాలలో నూతనంగా నిర్మిస్తున్న వంద పడకల ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పనుల పురోగతి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. నూతన ఆసుపత్రి నిర్మాణ పనులు త్వరగా పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా టీబీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ హిమబిందు, ఎన్ సి డి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అహ్మద్, ఆర్ఎంఓ డాక్టర్ బాలకృష్ణ, డిఈ రాజశేఖర్, ఏఈ నాగరాజు, వైద్యులు,సిబ్బంది పాల్గొన్నారు.



# సోమవారం నాటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

**జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో సోమవారం రోజున నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కాకతీయ విశ్వవిద్యాలయంలో సోమవారం నిర్వహించే స్నాతకోత్సవానికి రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ముఖ్యఅతిథిగా హాజరవుతున్న నేపథ్యంలో ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు పేర్కొన్నారు. వచ్చే సోమవారం యథావిధిగా జిల్లా కలెక్టరేట్ లో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కలెక్టర్ ప్రకటనలో వెల్లడించారు.

# ఫ్రెండ్స్ అవమానించారని బీటెక్ విద్యార్థిని ఆత్మహత్య

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**



జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్కు చెందిన కాటిపెల్లి నిత్య(21) హైదరాబాద్ లోని కెపిహెచ్బి కాలనీలోని ఓ హాస్టల్లో ఉంటూ బీటెక్ థర్డ్ ఇయర్ చదువుతోంది. ఇటీవల నిత్యను చదువులో వెనుకబడ్డావంటూ స్నేహితులు వైష్ణవి, సంజన అవమానించారు. దీంతో ఇంటికి వెళ్లిన నిత్య ఈ నెల 2న గడ్డి మందు తాగగా.. చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందింది. మృతురాలి కుటుంబసభ్యుల ఫిర్యాదుతో వైష్ణవి, సంజనలపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సదాకర్ తెలిపారు.

# దుర్గాబాయ్ దేశముఖ్ మహిళాసభ

**ఒకేషనల్ కోర్సులకు దరఖాస్తులు**

**హైదరాబాద్,జూలై5(జై భీమ్ న్యూస్) :**

దుర్గాబాయ్ దేశముఖ్ మహిళా సభ వొకేషనల్ కోర్స్ సెంటర్లో పలు కోర్సులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఫార్మసీ అసిస్టెంట్, హెల్త్ కేర్ మల్టీపర్పస్ వర్కర్ , ఆపరేషన్ థియేటర్ టెక్నీషియన్, డయాలసిస్ అసిస్టెంట్, ప్రీ ప్రైమరీ టీచర్ ట్రైనింగ్ తదితర సర్టిఫికెట్ కోర్సుల్లో చేరేందుకు కనీస అర్హత పదవ తరగతి అని వివరించారు. రెస్పిరేటరీ థెరపీ టెక్నీషియన్, ఈసీజీ టెక్నీషియన్, మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్, కార్డియాలజీ టెక్నీషియన్, రేడియోగ్రఫీ అసిస్టెంట్, క్యాథ్ ల్యాబ్ టెక్నీషియన్, పర్ఫ్యూజన్ టెక్నీషియన్ వంటి పారా మెడికల్ డిప్లొమా కోర్సుల్లో చేరేందుకు కనీస అర్హత ఇంటర్మీడియట్ అని చెప్పారు. అన్ని వయసుల వారు ఈ కోర్సుల్లో చేరేందుకు అర్హులని చెప్పారు. ఈ కోర్సుల్లో చేరేందుకు ఈ నెల 15వ తేదీ ఆఖరు అని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఆలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు 8309037134, 6805895867 నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

# మున్సిపాలిటీ కార్యాలయాన్ని సందర్శించి నజిల్లా న్యాయమూర్తి నిర్మలా



**వర్ధన్నపేట, (జై భీమ్ న్యూస్)**

వర్ధన్నపేట మున్సిపల్ పట్టణ కేంద్రంలో మున్సిఫ్ కోర్టు ఏర్పాటు లో భాగంగా పాత మున్సిపాలిటీ కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా న్యాయమూర్తి నిర్మలా గీతాంబ, ఏసిపి అంబటి నర్సయ్య,ప్రముఖ న్యాయవాది నిమ్మాని శేఖర్ రావు, తహసీల్దార్ విజయ్ సాగర్, మున్సిపల్ కమీషనర్ సుదీర్ కుమార్ ,సీఐ శ్రీనివాస్ రావు, ఎస్సై చందర్ , బార్ అసోసియేషన్ అధ్యక్షులతో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఎండీ ఆఫ్సర్, మండల అధ్యక్షులు ఎద్దు సత్యం, పోశాల వెంకన్న, సిలివేరు శ్రీధర్ యాదవ్,పులి శ్రీనివాస్, సమ్మెట సుదీర్,తుమ్మల రవీందర్, మంచాల రామకృష్ణ,పాక సుజాత, కొండేటి మహేందర్, కిమా నాయక్,అంగోతు బిక్షపతి, గుజ్జ రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో అభివృద్ధి పనులపై కలెక్టర్ సమీక్ష

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

ప్రభుత్వ విద్యాసంస్థల్లో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులపై విద్య శాఖ, ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కేజీబీవీ, ప్రభుత్వ పాఠశాలల్లో మొదటి, రెండో దశలో చేపట్టిన అభివృద్ధి పనులు, వాటి పురోగతి గురించిన వివరాలను డీఈవో వాసంతి, ఇంజనీరింగ్ అధికారులు జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ జిల్లాలోని తొమ్మిది కేజీబీవీ పాఠశాలల్లో పేరెంట్స్ కమిటీ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులను చేయడంపై వారం రోజుల్లో తెలియజేయాలన్నారు. విద్యార్థులకు అవసరమైన వివిధ సదుపాయాలను పాఠశాలలకు కేటాయించేందుకు ప్రతిపాదనలు తయారు చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీ, కళాశాలలు, గురుకులాలు, అంగన్వాడీ కేంద్రాలలో తాగునీరు, విద్యుత్, టాయిలెట్స్, తదితర అభివృద్ధి పనులను పూర్తిచేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో చేపట్టనున్న అభివృద్ధి పనులకు టెండర్లు పిలవాలన్నారు. ఈ సమావేశంలో ఈఈ నరేందర్ రెడ్డి, డిఈ రవీందర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# మంత్రి పొంగులేటి, రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్ కుమార్ తో రెవెన్యూ జేఏసీ సమావేశం

**జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో రెవెన్యూ ఉద్యోగుల సమస్యలపై మంత్రికి విన్నపం**

**సానుకూలంగా స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**కృతజ్ఞతలు తెలిపిన రెవెన్యూ జేఏసీ నేతలు**



హైదరాబాద్, (జై భీమ్ న్యూస్)

కొత్తగా రానున్న గ్రామ పాలన అధికారుల(జీపీవోల) కోసం ప్రతి రెవెన్యూ గ్రామంలో కార్యాలయ స్థలాన్ని కేటాయించాలని విన్నవించారు. జూనియర్ అసిస్టెంట్ల నుండి నాయబ్ తహసీల్దార్ వరకు అన్ని స్థాయిల రెవెన్యూ ఉద్యోగుల విధులను పునఃసమీక్షించి, జాబ్ చార్ట్ రూపొందించి ఇవ్వాలని, జిల్లాలు, జోన్లలో జూనియర్ అసిస్టెంట్ల నుంచి నాయబ్ తహసీల్దార్ వరకు ఉద్యోగుల పరస్పర అంగీకార బదిలీల అంశాన్ని పరిగణనలోకి తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులటి శ్రీనివాస రెడ్డికి తెలంగాణ ఉద్యోగ జేఏసీ చైర్మన్ వి లచ్చిరెడ్డి విన్నవించారు.రెవెన్యూ శాఖలో జూనియర్ అసిస్టెంట్ నుంచి నాయబ్ తహసీల్దార్ వరకు ఉన్న రెవెన్యూ ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు - పరిష్కరించాల్సిన అంశాలపై అభ్యర్థనకు సంబంధించి శనివారం తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్, తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ (టీజీఆర్ఎస్ఏ) గౌరవ అధ్యక్షులు వి.లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో రెవెన్యూ జేఏసీ నాయకులు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డితో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను రెవెన్యూ జేఏసీ బాధ్యులుగా మంత్రి పొంగులేటి దృష్టికి తీసుకెళ్లారు. ప్రధానంగా... , 2015 నుంచి మాజీ వీఆర్ఏల వారసుల కారుణ్య నియామకాలు నిలిచిపోయాయి. అర్హత కలిగిన అభ్యర్థులకు వీలైనంత త్వరగా కారుణ్య నియామకాలు చేపట్టాలని కోరారు.రెవెన్యూ ఉద్యోగులకు శిక్షణ ఇచ్చేందుకు ప్రతి జిల్లా కేంద్రంలో రెవెన్యూ అకాడమీలు ఏర్పాటుచేయాలనీ, అన్ని స్థాయిల రెవెన్యూ ఉద్యోగుల్లో ఉత్సాహాన్ని పునరుద్ధరించేందుకు క్రీడలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు.రెవెన్యూ ఉద్యోగాల ఖాళీలకు అనుగుణంగా, అర్హత కలిగిన జూనియర్ అసిస్టెంట్ నుంచి నాయబ్ తహసీల్దార్ క్యాడర్ వరకు పనిచేస్తున్న ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలని మంత్రిని కోరారు. ప్రస్తుత జనాభా, అవసరాలు మరియు రెవెన్యూ శాఖకు అప్పగించిన విధుల ఆధారంగా సీసీఎల్ఏ కార్యాలయం, కలెక్టరేట్లు, డివిజన్ కార్యాలయాలు, తహసీల్దార్ కార్యాలయాల స్టాఫ్ ప్యాటెర్న్‌ను పునః సమీక్షించాలని కోరారు.సర్టిఫికెట్ల జారీ మరియు భూ వివాదాల కారణంగా పని భారం తీవ్రంగా పెరిగినందున ప్రతి మండలానికి 3 స్పెషల్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ పోస్టులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.పోలీసు సిబ్బందికి ఇస్తున్నట్టుగానే రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లకు ద్విచక్ర వాహనాలు మరియు ఇంధన చార్జీలు ఇవ్వాలని మంత్రికి సూచించారు. విద్యుత్ చార్జీలు, ఇంటర్నెట్ ఖర్చులు, స్టేషనరీ ఖర్చులు పెరిగినందున ఆఫీస్ నిర్వహణ ఖర్చులను పెంచాలని అన్నారు. ప్రజాప్రతినిధులు మరియు వీఐపీల పర్యటనలు ఎక్కువవుతున్న నేపథ్యంలో తహసీల్దార్ కార్యాలయాలకు ప్రోటోకాల్ మరియు కంటింజెన్సీ ఖర్చులను మంజూరు చేయాలని కోరారు. తహసీల్దార్ కార్యాలయాల్లో మహిళా ఉద్యోగులు మరియు సందర్శకుల కోసం ప్రత్యేక వాష్‌రూంలు ఏర్పాటు చేయాలనీ, అవసరమైన అన్ని తహసీల్దార్ కార్యాలయాల్లో తగు మౌలిక సదుపాయాలను కల్పించాలి. అవసరమైన చోట్ల కొత్త భవనాలు నిర్మించాలనీ,భూభారతి చట్టం-2025ను సమర్థవంతంగా అమలు చేయడానికి గ్రామ పాలన అధికారుల నియామక ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలనీ, రెవెన్యూ మరియు ఇతర చట్టాలలో వస్తున్న మార్పులను ఉద్యోగులు సులభంగా అర్థం చేసుకొని, సమర్థంగా విధులు నిర్వహించేందుకు వారందరికీ క్రమం తప్పకుండా ఓరియంటేషన్ శిక్షణలు అందించాలని కోరారు. ఈ విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకొని, పరిపాలనా వ్యవస్థ సాఫీగా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ డిఎస్ లోకేష్ కుమార్ కు జైస్ చైర్మన్ వి లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు అండగా ఉంటుందని ఉద్యోగులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య పేగు బంధం ఉందని మంత్రి తెలిపారు ఉద్యోగులను అన్ని విధాలుగా ఆదుకునేందుకు కృషి చేస్తున్నామని అని తెలిపారు ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ డిఎస్ లోకేష్ కుమార్ కు ఉద్యోగ చైర్మన్ వి లచ్చిరెడ్డి ఆధ్వర్యంలోని రెవెన్యూ జేఏసీ బాధ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ తహసీల్దార్ అసోసియేషన్ రాష్ట్ర విమెన్ ప్రెసిడెంట్ రాధ, తెలంగాణ తాసిల్దార్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్ రాములు, రమేష్ పాక, పూల్ సింగ్ చౌహన్, టి జి ఆర్ ఎస్ ఏ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సుజాతాచౌహాన్, టి జి ఆర్ ఎస్ ఏ, సిసిఎల్ఏ యూనిట్ ప్రెసిడెంట్ రాంబాబు, సెక్రటరీ కృష్ణ చైతన్య, తెలంగాణ రెవిన్యూ సర్వీస్ అసోసియేషన్ అధ్యక్షులు బాణాల రామ్ రెడ్డి ప్రధాన కార్యదర్శి వి బిక్షం, తెలంగాణ తహసిల్దార్స్ అసోసియేషన్ అసోసియేట్ ప్రెసిడెంట్ చిల్లా శ్రీనివాస్, గ్రామ పాలన అధికారుల సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు గరికె ఉపేంద్రరావు, వి లక్ష్మీ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి విక్రయాలకు కార్మికులే టార్గెట్..!

**షాద్ నగర్ నియోజకవర్గంలో ఎక్సైజ్ పోలీసుల దాడులు**

**పోలీసుల అదుపులో గంజాయి విక్రయ నిర్వాహకుడు**

**ఎక్సైజ్ పోలీసుల చేతికి చిక్కిన గంజాయి చాక్లెట్లు**

**గంజాయి విలువ 3.5 లక్షలు**

**షాద్ నగర్ మీడియా సమావేశంలో జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి ఉజ్వల రెడ్డి వెల్లడి**



హైద్రాబాద్ జై భీమ్ న్యూస్

వలస కార్మికులే టార్గెట్ గా ఇతర రాష్ట్రాలకు చెందిన వారిని గంజాయి కి బానిసలను చేస్తూ పరిశ్రమలలో కార్మికులుగా పనిచేయడానికి వచ్చిన వ్యక్తులకు ఇబ్బడి ముబ్బడిగా గంజాయి అమ్ముతున్న అక్రమ వ్యాపారిని ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం ఎక్సైజ్ శాఖ అధికారులు దాడులు నిర్వహించి లక్షలాది రూపాయల విలువైన గంజాయిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నట్లు రంగారెడ్డి జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ అధికారి ఉజ్వల రెడ్డి వివరించారు. షాద్ నగర్ ఎక్సైజ్ పోలీసు శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి ఉజ్వల రెడ్డి మాట్లాడుతూ.. ఇక్కడ పారిశ్రామిక ప్రాంతాల్లో కార్మికులుగా నివసిస్తున్న వారికి గంజాయి విక్రయించేందుకు నందిగామ సమీపంలోని అయ్యప్ప స్వామి టెంపుల్ వద్ద ఒక చిన్న హొటల్ మరియు కిరాణం వ్యాపారం నిర్వహిస్తూ బీహార్ రాష్ట్రానికి చెందిన పింటూ సింగ్ అనే వ్యక్తి ఉత్తర భారత దేశంలోని కొన్ని రాష్ట్రాల నుండి గంజాయిని తీసుకువచ్చి గుట్టు చప్పుడు కాకుండా పలు కంపెనీలలో పనిచేస్తున్న ఇతర రాష్ట్రాల కార్మికులకు వాటిని అమ్ముతున్నట్లు పేర్కొన్నారు. వారం రోజులు పాటు నిఘా ఉంచి శనివారం సదరు వ్యక్తిని పట్టుకొని నిందితుని వద్ద 2.250 కిలో గ్రాముల ఎండు గంజాయి, 9.13 కిలోగ్రాముల గంజాయి చాక్లెట్లను స్వాధీనం చేసుకున్నట్లు ఆమె తెలిపారు. స్వాధీనం చేసుకున్న ఎండు గంజాయి మరియు గంజాయి చాక్లెట్ల విలువ సుమారు 3.5 లక్షల వరకు ఉంటుందని ఆమె తెలిపారు. అరెస్టు చేసిన నిందితుని పూర్తిస్థాయిలో విచారణ జరుపుతున్నామని, విచారణ అనంతరం కోర్టులో హాజరు పరుస్తామని తెలిపారు. ఎక్సైజ్ దాడుల్లో నందిగామ ఏరియా ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సునీత, షాద్ నగర్ ఏరియా ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీనివాస్, ఎక్సైజ్ పోలీసులు రవి, సుధీర్, వినోద్, రాజయ్య, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలంబాట కార్యక్రమం



హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

హసన్ పర్తి సెక్షన్ పరిధిలోని గంటూరుపల్లి గ్రామంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలం బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హనుమకొండ జిల్లా డివిజనల్ ఇంజినీర్(టెక్నికల్, సేఫ్టీ ఆఫీసర్) ఎ. విజేందర్ రెడ్డి హాజరు అయ్యి రైతులతో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు ముఖ్యంగా ఈ వర్ష కాలంలో స్టార్టర్లు, ట్రాన్స్ఫార్మర్స్ ల దగ్గర జాగ్రత్తగా ఉండాలని, వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.అలాగే లూజ్ లైన్స్, వంగిన పోల్స్ సిబ్బంది సరి చేస్తుంటే తగు జాగ్రత్తలు తీసుకోవాలని వోల్ట్ అలెర్ట్ మీటర్ మరియు ఎర్తింగ్ వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హసన్ పర్తి ఎడిఈ అశోక్, ఎఈ శిరీష్ కుమార్, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నాయిని రాజేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన మారం జగదీశ్వర్


**టీఎన్‌జీఓస్ కేంద్ర సంఘ అధ్యక్షులు జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు**



హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

జేఏసీ చైర్మన్ ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో ఉద్యోగ సంఘాల నేతలు శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి నీ మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందించడం జరిగింది. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ తన నియోజక వర్గంలో ఉద్యోగ కుటుంబాలు ఎక్కువ అని వారందరికీ అనునిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారం కొరకు అనునిత్యం కృషి చేస్తున్నానని పేర్కొన్నారు. తాను ఉద్యోగుల కుటుంబ సభ్యునిగానే ఉంటున్నానని అన్నారు.ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. మారం జగదీశ్వర్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు అనునిత్యం కృషి చేస్తున్న రాజేందర్ రెడ్డి కి అభినందనలు తెలియజేయడం జరిగినది.ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని,వాటి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. ఆకుల రాజేందర్ మాట్లాడుతూ ఉద్యోగుల కుటుంబ సభ్యునిగా ఉంటూ, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు అనునిత్యం కృషి చేస్తున్న రాజేందర్ రెడ్డి కి ఉద్యోగుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరీ సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, కోశాధికారి పనికేల రాజేష్, గౌరవ అధ్యక్షులు శ్యాంసుందర్, కేంద్ర సంఘ నేత రాము నాయక్, రాగి శ్రీనివాస్, లక్ష్మి ప్రసాద్, నాలుగవ తరగతి ఉద్యోగుల రాష్ట అధ్యక్షులు దాస్య నాయక్, జిల్లా నేతలు కత్తి రమేష్, ఆకుల రాజమౌళి, సురేష్, రామ్ ప్రసాద్, శ్రీనివాస్, పృథ్వి, రాజేష్ ఖన్నా, ములుగు జిల్లా అధ్యక్షులు పోలు రాజు, కార్యదర్శి మేడి చైతన్య పాల్గొన్నారు.


## ఎన్సిపీ పార్టీ కార్యాలయాలు ప్రారంభించండి



హైద్రాబాద్ జై భీమ్ న్యూస్

ఎన్సిపి పార్టీ ఎన్డీఏ మహ కుటమి పార్టీ కార్యాలయాలను తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రతి ఒక్క నియోజకవర్గంలో ఏర్పాటు చేయాలి అని జాతీయ కార్యాలయం నుంచి ఎన్సీపీ పార్టీ ఎన్డీఏ కూటమి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జ్ మద్దిశెట్టి సామేలుకి తెలియ చేయటం జరిగింది. ఎన్సిపి పార్టీ ఎన్డీఏ మహా కూటమి భాగంగా తెలంగాణ రాష్ట్రంలో విస్తరిస్తున్న క్రమంలో నియోజకవర్గాల వారీగా పార్టీ కార్యాలయాలను ఏర్పాటు చేయాలి అని నియోజక వర్గాల ఇంచార్జీలను నియమించాలి అని అదే విధంగా పార్టీ జిల్లా అధ్యక్షులు పూర్తి కమిటీలను నియమించాలి అని ఎన్సిపి పార్టీ జాతీయ అధ్యక్షులు, మహా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు అజిత్ దాదా కార్యాలయం నుంచి మద్దిశెట్టికీ ఫొన్ ద్వార తెలియచేయటం జరిగింది. ఈ నెల10వ తారీఖున నుండి అన్ని నియోజక వర్గాల వారీగా పార్టీ కార్యాలయాలు ఏర్పాటు చేస్తున్నట్లు మద్దిశెట్టి మీడియా ముఖంగా తెలియజేసారు. దానిలోభాగంగా పార్టీ కార్యకర్తలను చాపకింద నిరులగా విస్తరి%శీ%ప చేస్తూ ప్రజా సమస్యలపై ప్రజలకు ఉన్నటువంటి సమస్యలపై అధికారులను కలుస్తు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి కేంద్ర ప్రభుత్వం దృష్టికి వారీ సమస్యలను తీసికెళ్ళి సమస్యలను పరిష్కరించే విషయంలో మద్దిశెట్టి చురుకైన పాత్రను పోషిస్తున్నందుకు ఉప ముఖ్యమంత్రి వర్యులు పార్టీ జాతీయ అధ్యక్షులు మద్దిశెట్టినీ అభినందించారు.

## భద్రకాళి ఆలయంలో శాకంబరి నవరాత్రి మహొత్సవాలు



వరంగల్ జై భీమ్ న్యూస్

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో శాకంభరీ నవరాత్ర మహొత్సవములు పదవ రోజుకు చేరుకున్నాయి. జ్యోతిశ్శాస్త్రం ప్రకారం దశమీ తిథికి అధిదేవత యముడు. ఈ తిథికి దశమహావిద్యలలోని కాళి క్రమాన్ని అనుసరించి నీలా అమ్మవారు అధిదేవత ఈమె యముని యొక్క సంహార శక్తి ఈమెను ఆరాధించిన వారిని మృత్యువు బాధించదు. ఈమె భక్తులు దీర్ఘమైన ఆయుష్మను కలిగియుంటారు. అనగా ఈతి బాధలు ఈమె భక్తుల దరిచేరవు. ఇహపర సౌఖ్యాలను ఈ నీలా అమ్మవారు ప్రసాదిస్తుంది. అట్లాగే షోడశీ క్రమాన్ని అనుసరించి ఈ రోజుకు అధిదేవత నిత్యా భక్తులకు శాశ్వతమైన ఆనందాన్ని ఈ మాత ప్రసాదిస్తుంది. కాబట్టి ఈ మాతను నిత్యా అని శాస్త్రాలు చెబుతున్నాయని ఆలయ ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషు తెలిపారు.

# ఆర్టీసీ బస్సు ఢీకొని ఒకరు మృతి




**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ కేయూ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ నెల 5న సాయంత్రం 6 గంటల సమయంలో తులసి బార్ దగ్గర మహమ్మద్ యాకుబ్ అనే వ్యక్తి రోడ్డు దాటుతుండగా, సిరిసిల్ల డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు హనుమకొండ వైపు నుండి వేములవాడ వెళ్తుండగా, బస్సు డ్రైవర్ బస్సును అతివేగంగా, అజాగ్రత్తగా నడుపుతూ రోడ్డు దాటుతున్న యాకుబ్ ని ఢీకొట్టేసరికి, అతడికి తలకి, ఇతర శరీర భాగాలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీస్ వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పారిపోయి వచ్చిన బాలుడుని తల్లిదండ్రులకు అప్పగించిన కాజీపేట రైల్వే పోలీసులు

**తల్లిదండ్రుల నుండి పారిపోయి వచ్చిన బాలుడిని పట్టుకున్న 12 గంటల లోపల తల్లిదండ్రులకు అప్పగించిన జి ఆర్ పి కాజీపేట పోలీస్, చైల్డ్ హెల్ప్ లైన్**





**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

బాలుడు కంచుమూర్తి ప్రీతం సందీప్(13) తండ్రి పేరు గంగాధర్ విద్యార్థి తల్లిదండ్రులు మందలించడం వలన ఇంటి నుండి పారిపోయినాడు. ప్రీతం సందీప్ తప్పిపోయాడని తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు దోమలగూడ పిఎస్ హైదరాబాద్ నందు క్రైమ్ నెంబర్ 213/2025 యూ/హెచ్ బాయ్ మిస్సింగ్ కేసు నమోదు అయ్యింది. చైల్డ్ హెల్ప్ లైన్ ద్వారా బాలుడు యొక్క తల్లిదండ్రులను గుర్తించి వారికి అప్పగించడం జరిగింది. బాలుడిని సరైన సమయంలో గుర్తించి తల్లిదండ్రులను అప్పగించడంలో ప్రత్యేక శ్రద్ధ వహించిన రమణారెడ్డిని ఎస్ హెచ్ ఓ, ఆర్ పి ఎస్ కాజీపేట గారిని మరియు అతని టీంను జిఆర్పి రైల్వే ఇన్స్పెక్టర్ వి. నరేష్ కుమార్ అభినందించారు.

# వికారాబాద్ విహార యాత్రలో ఇద్దరు హైదరాబాద్ మహిళలు మృతి

**వికారాబాద్ జిల్లా జై భీమ్ న్యూస్:**

హైదరాబాద్ నుంచి విహార యాత్ర కు వచ్చిన ఇద్దరు మహిళలు మృతి చెందిన ఘటన వికారాబాద్ లో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రాకారం వికారాబాద్ మండలం సర్పన్ పల్లి ప్రాజెక్ట్ సమీపంలోని వెల్దర్ నెస్ రిసార్ట్ కు హైదరాబాద్ కు చెందిన రీటా కుమారి (55) పూనమ్ సింగ్ (56) వచ్చారు. విహార యాత్రలో భాగంగా ఈరోజు సాయంత్రం 05: 00 గంటలకు ప్రాజెక్టులో నలుగురు బోటింగ్ చేస్తుండగా బోట్ ఒక్కసారిగా పల్టీ కొట్టింది. స్థానికులు ఇద్దరిని కాపాడగా ప్రమాదంలో ఇద్దరు మహిళలు చనిపోయారు, పోలీసులు ఘటన స్థలానికి వచ్చి పరిశీలించారు.





# బాలసముద్రంలోని గిరిజన కోచింగ్ సెంటర్ వేరే చోట మార్చి ఎస్టీ హాస్టల్ ఓపెన్ చేయాలి

**జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులుకి వినతిపత్రం అందజేసిన విద్యార్థి నాయకులు**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

బాలసముద్రంలోని గిరిజన శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గిరిజన కోచింగ్ కోచింగ్ సెంటర్ వేరే చోట మార్చి ఎస్టీ హాస్టల్ ఓపెన్ చేయాలని జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ కి అధికారిక పర్యటనలో భాగంగా జులైవాడ కలిసి వివిధ సమస్యలపై కూడిన వినతిపత్రం అందజేసినట్లు డియస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు అజ్మీరా వెంకట్ గిరిజన విద్యార్థి సంఘం బిఆర్ఎస్వీ నియోజకవర్గ ఇంచార్జి లకావత్ చిరంజీవి సేవాలాల్ సేనా హన్మకొండ జిల్లా అధ్యక్షుడు భూక్య సిద్దు నాయక్ (సమ్ములాల్) తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హన్మకొండ నియోజకవర్గంలోని నియోజకవర్గంలోని ఎస్టీ బాలుర హాస్టల్ లేకపోవడంతో విద్యార్థులు చదువుకోవడానికి ఇబ్బందులు పడుతుంటే ఐటిడిఏ అధికారులకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు హన్మకొండ బాలసముద్రంలోని ఎస్టీ బాలుర హాస్టల్ ఉంటే ఎమ్మెల్యేకి తప్పుడు సమాచారం ఇచ్చి గత సంవత్సరంలో వర్ధన్నపేట నియోజకవర్గంలో అరెపల్లికి తరలించడంతో హన్మకొండ నియోజకవర్గంలో ఎస్టీ బాలుర హాస్టల్ లేకపోవడంతో విద్యార్థులు చదువుకు దూరమై స్వస్తి పలుకుతున్నారని హన్మకొండ నగరంలోని ఎస్టీ హాస్టల్ ఓపెన్ చేస్తే ఐటిడిఏ అధికారులకు ఇబ్బందులు ఏమిటని ప్రశ్నించారు. అదే విధంగా అశోకకాలనీ లోని ఉన్నటువంటి ఎస్టీ పోస్ట్ మెట్రిక్ కాలేజీ హాస్టల్లో గిరిజన కోచింగ్ సెంటర్ అభ్యర్థులను రాత్రి సమయంలో పంపడంతో కాలేజి హాస్టల్ గత సంవత్సరం విద్యార్థులకే గదులు సరిపోవడం లేదన్నారు. హాస్టల్లో కొత్తగా చేరుదాం అంటే విద్యార్థులను అడ్మిషన్ తీసుకోవడం లేదని దీంతో కళాశాల హాస్టల్లో 4 రూంలు కోచింగ్ సెంటర్ అభ్యర్థులు వాడుకోవడంతో కాలేజీ



హాస్టల్ విద్యార్థులకు ఉండడానికి వెసులుబాటు లేక ఇరుకు గదులలో విద్యార్థులు ఇబ్బందులు పడుతుంటే కూతవేటు దూరంలోని ఉన్న ఐటిడిఏ కార్యాలయంలో ఉన్నా అధికారులకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు ఇప్పటికైనా ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి పీఓ డిటిడిఓ స్పందించి గిరిజన శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గిరిజన కోచింగ్ సెంటర్ భట్టుపల్లిలో కానీ, చింతగట్టులో ఖాళీగా ఉన్నటువంటి గిరిజన భవనంలో గిరిజన కోచింగ్ సెంటర్ మార్చి బాలసముద్రంలోని భవనంలో ఎస్టీ బాలుర హాస్టల్ ఓపెన్ చేయాలని కోరారు. అదే విధంగా స్టేషన్ ఘనపూర్ గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో ఉపాధ్యాయులను గత నాలుగైదు సంవత్సరాల నుండి డిప్యూటేషన్ పై వేరే పాఠశాలలకు పంపడంతో కాంట్రాక్టు టిచర్ లతో భోధన చెప్పిస్తుంటే అక్కడ చదివే గిరిజన విద్యార్థినీలు ఇబ్బందులు పడుతున్నా ఎవరికి చెప్పుకోలేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గత పన్నెండు సంవత్సరాల నుండి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు రాజకీయ అధికారులు పలుకుబడితో ఐటిడిఏ కార్యాలయంలో కోచింగ్ సెంటర్ లో ప్రిన్సిపాల్ డిప్యూటేషన్ పై విధులు నిర్వహిస్తున్నారని లక్షలలో జీతం తీసుకునేది స్టేషన్ ఘనపూర్ ఆశ్రమ పాఠశాలలో విధులు నిర్వహించేది వేరే చోట అని అన్నారు దీనివలన స్టేషన్ ఘనపూర్ విద్యార్థినీలు నష్టం జరుగుతుందని తెలిపారు ఈ విషయంపై ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ సానుకూలంగా స్పందించి డిటిడిఓతో మాట్లాడి తెలుసుకున్నారు. అదే విధంగా ప్రాజెక్టు అధికారి పీఓతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని అన్నారు. హన్మకొండ నియోజకవర్గంలోని ఎస్టీ హాస్టల్ ఓపెన్ చేయాలని స్థానిక ఎమ్మెల్యే, గిరిజన శాఖ మంత్రి జిల్లా కలెక్టర్ ని కలుస్తామని వారు అన్నారు. బాలసముద్రం నుండి గిరిజన కోచింగ్ సెంటర్ తరలించే వరకు ఉపాధ్యాయుల డిప్యూటేషన్ రద్దు చేసేంతవరకు విద్యార్థులను సమీకరించి దశలవారీగా ఆందోళనలు నిర్వహిస్తామని తెలిపారు.

# అతనిదంతా క్రిమినల్ మనస్తత్వం

**క్రికెటర్ షమీపై మాజీ భార్య హసీన్ జహాన్**

**కోల్‌కతా,జూలై5(జై భీమ్ న్యూస్) :**

టీమ్ఇండియా సీనియర్ బౌలర్ మహ్మద్ షమీపై అతడి మాజీ భార్య హసీన్ జహాన్ సంచలన ఆరోపణలు చేశారు. అతడో కర్కశ వ్యక్తిత్తం కలిగిన వ్యక్తి అని దుయ్యబట్టారు. ఇటీవల విడాకుల సందర్భంగా తనకు ఇచ్చే భరణం సరిపోదని ఆమె తెలిపింది. తాజాగా అతడు వ్యక్తిత్వం లేని, క్రూరమైన మనస్తత్వం కలిగిన వాడని, అందుకే తనను ఎంతగానో వేధించాడని ఆమె ఆరోపించారు. వీరి విడాకుల కేసుకు సంబంధించి ఇటీవల కలకత్తా హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. 2018లో హసీన్ అతడిపై గృహహింస కేసు పెట్టింది. దీనిపై కొన్నేళ్లుగా విచారణ జరుగుతోంది. ఈ క్రమంలోనే ఇటీవల హసీన్, ఆమె కుమార్తె సంరక్షణ కోసం రూ.4 లక్షలను భరణం కింద చెల్లించాలని షమీని కలకత్తా హైకోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో షమీని విమర్శిస్తూ హసీన్ జహాన్ ఇన్‌స్టా వేదికగా సుదీర్ఘ పోస్ట్ చేశారు. గత ఏడేళ్లుగా మన మధ్య న్యాయపోరాటం జరుగుతోంది. నీ క్యారెక్టర్ లేనితనం, దురాశ, క్రూరమైన మనస్తత్వంతో సొంత కుటుంబాన్నే చేజేతులా నాశనం చేశావ్. మమ్మల్ని చంపడానికి, మా పరువు తీసి వేధించడానికి, నన్ను ఓడించడానికి నువ్వు ఎంతమంది క్రిమినల్స్‌కు డబ్బు ఇచ్చి ఉంటావ్. దానివల్ల నువ్వు ఏమైనా సాధించావా? పురుషాధిక్య సమాజంలో నాపై నిందలేసి నువ్వు మద్దతు కూడగట్టు-గలవేమో..! కానీ, ఏదో ఒకరోజు నీకు కూడా కష్టకాలం మొదలవుతుంది. అప్పుడు నీకు అండగా నిలిచినవాళ్లే నిన్ను తరిమేస్తారు. చట్టంపై నాకు నమ్మకం ఉందని షమీని ఆమె దుయ్యబట్టారు. క్రిమినల్స్, వేశ్యలకు నువ్వు ఇచ్చిన డబ్బును.. మన కుమార్తె చదువు కోసం వెచ్చించి ఉంటే, మన భవిష్యత్తు కోసం ఉపయోగించి ఉంటే ఇప్పుడు మన జీవితం ఎంతో బాగుండేది. మనమంతా ఎంతో మర్యాదగా జీవించేవాళ్లం అంటూ హసీన్ జహాన్ రాసుకొచ్చారు. నాకు ఆ భగవంతుడు ఎంత ధైర్యాన్ని, సహనాన్ని ఇచ్చాడో చూడు. నిజం కోసం నేను ఏళ్లతరబడి పోరాడుతూనే ఉన్నాను... ఉంటాను కూడా. అందుకే, నువ్వు ఎంతమంది క్రిమినల్స్‌తో చేతులు కలిపినా నన్ను ఏమీ చేయలేకపోతున్నావ్. ఈ 2014లో హసీన్‌తో షమీకి వివాహమైంది. వీరికి కుమార్తె జన్మించింది. అయితే, ఆ తర్వాత వీరిద్దరి మధ్య మనస్పర్థలు రావడంతో విడివిడిగా ఉంటున్నారు.

# అసెంబ్లీలోనే చర్చిద్దాం రండి

**హైదరాబాద్,జూలై5(జై భీమ్ న్యూస్):**

ఏ అంశమైనా చర్చకు అసెంబ్లీ దేవాలయం లాంటిదని, అక్కడే అన్ని విషయాలు చర్చించడానికి ప్రభుత్వం సిద్దంగా ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సవాల్ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. బనకచర్ల , రాష్ట్రంలో అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలకు సంబంధించి ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ శాసనసభ స్పీకర్‌కి లేఖ రాస్తే అసెంబ్లీలో చర్చకు సిద్ధమని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. విదేశాలకు వెళ్లడంతో ఈ విషయం కేటీఆర్‌కి తెలియకపోవచ్చని ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రజలకు వాస్తవాలు తెలియాలంటే దేవాలయం లాంటి అసెంబ్లీలో చర్చ జరగాలని అన్నారు. ఎక్కడో ప్రెస్‌క్లబ్‌లో ఇలాంటి చర్చలు సహేతుకం కాదన్నారు. అసెంబ్లీలో చర్చకు సిద్ధమని సవాల్ చేయాల్సిన కేటీఆర్ ప్రెస్ క్లబ్‌లో చర్చ చేద్దాం అంటున్నారని ఎద్దేవా చేశారు. ప్రెస్ క్లబ్‌లో చర్చ చేయడం సరైన విధానం కాదు. తెలంగాణ ప్రజానీకానికి తెలియాలంటే అసెంబ్లీలోనే చర్చ జరగాలి. చర్చకు మేము సిద్ధమని స్పష్టం చేశారు. కేటీఆర్‌కు సవాల్ విసురుతున్నా.. చర్చ బషీర్ బాగ్‌లో కాదు శాసన సభలో చేద్దాం. ప్రత్యేక అసెంబ్లీ సమావేశం ఏర్పాటు చేయండని కేసీఆర్‌తో లేఖ రాయించండని సూచించారు. బనకచర్లకు పునాది వేసింది బీఆర్ఎస్.. బేసిన్లు, భేషజాలు లేవని ఏపీకి నీటిని కట్టబెట్టింది ఆ పార్టీనేనని ఆరోపించారు. గతంలో ఏపీ మాజీ సీఎం జగన్‌తో నీటి ఒప్పందాలు చేసుకుంది ఎవరని ప్రశ్నించారు. పోతిరెడ్డిపాడు, బనకచర్లపై అప్పుడు మౌనంగా ఉన్నది ఎవరని నిలదీశారు. తెలంగాణకు అన్యాయం చేసింది ముమ్మాటికీ బీఆర్ఎస్ పార్టీనేనని విమర్శించారు. ఇవన్నీ మరచి సవాళ్లు చేస్తే ప్రజలు నమ్మరని అన్నారు. అలాగే కేసీఆర్ను అసెంబ్లీకి వచ్చి చర్చలో పాల్గొనమని చెప్పండన్నారు. మేము చర్చకు భయపడే వాళ్లం కాదన్నారు. అసెంబ్లీకి రాకుండా బయట సవాళ్లు చేయడం ఏంటని ఫైర్ అయ్యారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచి చూపిస్తామని కేటీఆర్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు.

# మసూద్ అజహర్, హాఫీజ్ సయీద్‌లు ఎక్కడ ?

**మా దగ్గరే ఉంటే అడ్రస్ చెప్పండి**

**పాక్ నేత బిలావల్ భుట్టో వ్యంగ్య వ్యాఖ్యలు**

**లాహోర్,జూలై5(జై భీమ్ న్యూస్) :**

మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది, జైషే మహ్మద్ ముఠా అధినేత మసూద్ అజార్, లష్కరే తోయిబా చీఫ్ హాఫీజ్ సయీద్‌లు ఎక్కడున్నారో చెప్పాలని ఆ దేశ మాజీ మంత్రి, పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ అధినేత బిలావల్ భుట్టో అన్నారు. వీరు పాకిస్థాన్‌లో స్వేచ్ఛగా తిరుగుతున్నారని భారత్ ఎన్నిసార్లు చెబుతున్నా.. పాక్ మాత్రం దాన్ని అంగీకరించట్లేదు. తాజాగా బిలావల్ భుట్టో కూడా మరోసారి అబద్ధాలతో ముందుకు వచ్చి అమాయకత్వం నటించారు. మసూద్ ఎక్కడున్నాడో తమకు తెలియదని అంటున్నారు. అతడు పాక్‌లో ఎక్కుడున్నాడో భారత్ చెబితే సంతోషంగా అరెస్టు చేస్తామంటూ వ్యంగ్యంగా మాట్లాడారు. ఓ అంతర్జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో బిలావల్ భుట్టో ఈ వ్యాఖ్యలు చేశారు. హాఫీజ్ సయీద్ స్వేచ్ఛగా తిరుగుతున్నాడంటూ వస్తున్న వార్తలు అవాస్తవం. అతడు పాక్ కస్టడీలోనే ఉన్నాడు. ఇక, మసూద్ అజార్ విషయానికొస్తే అతడు ఎక్కుడున్నాడో మేం గుర్తించలేకపోతున్నాం.అరెస్టు చేయలేకపోతున్నాం. గతంలో జరిగిన కొన్ని ఘటనలను గుర్తుచేసుకుంటే.. బహుశా అతడు అఫ్గానిస్థాన్‌లో ఉండి ఉంటాడని భావిస్తున్నాం. ఒకవేళ అతడు పాక్ గడ్డ పైనే ఉన్నట్లు- భారత ప్రభుత్వం మాకు కచ్చితమైన సమాచారం ఇస్తే.. మేం సంతోషంగా అతడిని అరెస్టు చేస్తాం. కానీ, న్యూదిల్లీ ఆ వివరాలు ఇవ్వదని అంటూ భుట్టో ఆరోపణలు చేశారు. ఇటీవల జమ్మూకశ్మీర్‌లో జరిగిన పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ 'ఆపరేషన్ సిందూర్ ను విజయవంతంగా చేపట్టిన సంగతి తెలిసిందే. పాక్, పీఓకేలోని జైషే, లష్కరే ఉగ్ర స్థావరాలే లక్ష్యంగా భీకర దాడులకు పాల్పడింది. ఈ దాడుల్లో ఉగ్రముఠాల ప్రధాన కార్యాలయాలు ధ్వంసమయ్యాయి. అంతేకాదు.. భారత్ దాడుల్లో తమ కుటుంబంలో 10 మంది చనిపోయారని మసూద్ అజార్ చెప్పినట్లు వార్తలు వచ్చాయి. ఈ పరిణామాల వేళ.. భుట్టో తాజాగా చేసిన వ్యాఖ్యలు దాయాది ద్వంద్వవైఖరికి అద్దం పడుతున్నాయి. పాక్ కేంద్రంగా పనిచేస్తున్న జైషే మహ్మద్ ఉగ్ర ముఠా అధినేత అయిన మసూద్.. భారత్‌లో పలు భీకర దాడులకు సూత్రధారి. 1995లో భారత్ అతడిని అరెస్టు చేసింది. అయితే, 1999లో కొందరు ఉగ్రవాదులు విమానాన్ని హైజాక్ చేసి అతడిని విడిపించుకున్నారు. ఆ తర్వాత అతడు జైషేను స్థాపించాడు. 2001లో పార్లమెంట్‌పై జరిగిన ఉగ్రదాడి, 2008లో ముంబయిలో జరిగిన బాంబు పేలుళ్లలోనూ ఇతడి ప్రమేయం ఉంది. 2019లో మసూద్‌ను ఐరాస అంతర్జాతీయ ఉగ్రవాదిగా ప్రకటించింది. అయినా అతడిని అప్పగించడంలో పాక్ మెలికలు పెడుతునే ఉంది.

# అడ్వాన్స్‌డ్ పీజీ డిప్లొమా పరీక్షలు వాయిదా

**హైదరాబాద్,జూలై5(జై భీమ్ న్యూస్):**

ఉస్మానియా యూనివర్సిటీ- పరిధిలోని అడ్వాన్స్‌డ్ పీజీ డిప్లొమా ఇన్ బయో ఇన్ఫర్మేటిక్స్ పరీక్షలను వాయిదా వేస్తున్నట్లు ఓయూ ఎగ్జామ్స్ కంట్రోలర్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సు రెండో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలను ఈనెల ఏడవ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు- గతంలో ప్రకటించినప్పటికీ, వివిధ కారణాల రీత్యా ఈ పరీక్షలను వాయిదా వేసినట్లు- చెప్పారు. ఈ పరీక్షలను తిరిగి ఈ నెల 23వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు- ప్రకటించారు. పరీక్ష కేంద్రం, సమయంలో మార్పు ఉండబోదని స్పష్టం చేశారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ ÷ఔ.÷ఎపశశ.శ-. లో చూసుకోవాలని సూచించారు.

# చిన్నారులపై లైంగిక దాడి కేసుల్లో కఠిన శిక్షలు









**సామాజిక మాధ్యమాల విషయంలో జాగ్రత్తలు**
**లైంగిక వేధింపుల నుంచి పూర్తిస్థాయి రక్షణకు చర్యలు**
**పిల్లలు, మహిళల రక్షణకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నాం**
**లైంగిక దాడులపై సదస్సులో సిఎం రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్,జూలై5(జై భీమ్ న్యూస్):**

చిన్నారులు, మహిళల భద్రతకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. భరోసా కేంద్రాల ద్వారా బాధితులకు అండగా ఉంటున్నట్లు చెప్పారు. 'లైంగిక దాడుల బాధిత చిన్నారుల రక్షణ, భద్రత' అంశంపై హైదరాబాద్‌లో నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. చిన్నారులపై లైంగిక హింసను అందరూ ఖండించాలన్నారు. ఇలాంటి కేసుల్లో నిందితులను కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. సామాజిక మాధ్యమాల విషయంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సదస్సులో సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ సూర్యకాంత్, హైకోర్టు న్యాయమూర్తులు, డీజీపీ జితేందర్, పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. స్టేట్ లెవెల్ స్టేక్ హోల్డర్స్ కన్సల్టేషన్ మీట్-2025 కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. వాయిస్ ఫర్ ది వాయిస్ లెస్ అనే థీమ్ తో.. తమ బాధను చెప్పుకోలేని వారికి రక్షణ కల్పించేందుకు ప్రస్తుత పరిస్థితుల్లో ఇలాంటి రాష్ట్రస్థాయి సమావేశం ఏర్పాటు చేయడం చాలా అవసరం అన్నారు. ఎంతో కీలకమైన అంశంపై సదస్సు నిర్వహిస్తున్న తెలంగాణ పోలీసు, ఇతర నిర్వాహకులను అభినందిస్తున్నా.. ఇలాంటి నేరాలను నియంత్రించడమే కాకుండా బాల బాధితులకు చట్టపరమైన అన్ని రకాల రక్షణ కల్పించాల్సి ఉంది. లైంగిక వేధింపుల నుంచి అన్ని రకాలుగా రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మా ప్రభుత్వం పిల్లలు, మహిళల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది. బాలికల సంరక్షణ కోసం తెలంగాణ భరోసా ప్రాజెక్టును తీసుకొచ్చిందన్నారు. అనుసంధానంగా 29 కేంద్రాలు పనిచేస్తున్నాయి. ఈ కేంద్రాల ద్వారా పోలీసు సహాయమే కాకుండా న్యాయ పరమైన సహాయం, వైద్య సహాయం, కౌన్సెలింగ్ వంటి సేవలను అందిస్తున్నాయి. హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న భరోసా కేంద్రం ద్వారా చైల్డ్ ఫ్రెండ్లీ కోర్టులను ప్రారంభించిన మొదటి రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది. కేసులను వేగవంతంగా పరిష్కరించడమే కాకుండా పిల్లలకు సంపూర్ణ రక్షణ, వారిలో విశ్వాసం, అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవడం ఈ కేంద్రాల లక్ష్యం అని వివరించారు. పోక్సో చట్టం, జ్యువెనైల్ చట్టాలు మన ప్రగతిశీల సాధనాలుగా పనిచేస్తున్నాయి. అయితే ఆచరణలో కొన్ని సమస్యలు ఎదురవుతున్నాయి. ఆ చట్టాలు బాధితులకు ఎలాంటి హాని కలిగించకుండా, వారి భవిష్యత్తుకు రక్షణగా సంపూర్ణ సహాయకారిగా ఉండాలి. సోషల్ మీడియా ద్వారా పిల్లలపై జరిగే దురాగతాలు, దుర్వినియోగం చేస్తున్న వారి పట్ల ఎలాంటి కరుణ చూపకుండా దోషుల విషయంలో కఠినంగా వ్యవహరించాలి. ఇందుకు అవసరమైన చర్యలు తీసుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉంది. న్యాయం కేవలం కోర్టుల్లోనే కాకుండా ప్రతి దశలోనూ రక్షణ ఉండాలి. పోలీస్ స్టేషన్, బాలల సంక్షేమ కేంద్రాలతో అన్ని పక్రియల ద్వారా పిల్లలకు న్యాయం దక్కాలి. రక్షణ కల్పించాలని సిఎం అన్నారు. గౌరవ న్యాయమూర్తులు, పోలీసు అధికారులు బాలల సంక్షేమ కమిటీ-లు, ఇతర అభివృద్ధి భాగస్వామ్య సభ్యులందరికీ... విజ్ఞప్తి చేస్తున్నాను. ఇలాంటి విషయాల్లో అందరం కలిసికట్టు-గా ముందుకు సాగుదాం. న్యాయమంటే కేవలం శిక్షలు విధించడం వరకే కాదు. బాధితుల జీవితానికి భరోసా కల్పించాలి. వారికి అవసరమైన రక్షణ, సమాజంలో తగిన గౌరవం కల్పించేలా చర్యలు తీసుకుని వారి బాల్యాన్ని తిరిగి పొందేలా చర్యలు ఉండాలని అన్నారు.

## నాన్‌వెజ్ వల్ల ఇన్ని సమస్యలు వస్తాయా?



ప్రతి రోజూ నాన్ వెజ్ తింటే అనేక అనారోగ్య సమస్యలు వస్తాయి అంటున్నారు నిపుణులు. ప్రతి రోజూ నాన్ వెజ్ ఐటెమ్స్ తినే వారిలో ఖచ్చితంగా కొన్ని వ్యాధులు వస్తాయట. ఆహార అలవాట్లు.. శరీర ఆరోగ్యం మీదనే కాకుండా.. మానసిక ఆరోగ్యం మీద కూడా ప్రభావం చూపిస్తుంటాయి. రోజూ ఫాస్ట్ ఫుడ్స్, లేదా మాంసం తినే వారిలో సాధారణంగా డయాబెటీస్, బీపీ, క్యాన్సర్, ఊబకాయం, కొలెస్ట్రాల్ వంటి సమస్యలు వస్తాయి. అంతేకాదు మతి మరుపు కూడా వచ్చే అవకాశం ఉందట. ప్రతిరోజూ మాంసం తినే వారిలో వయసు పెరిగే కొద్దీ మతిమరుపు వచ్చే అవకాశం ఎక్కువ ఉంటుంది. ఎలా అనుకుంటున్నారా? ఆస్ట్రేలియాలోని బాండ్ యూనివర్శిటీలో 438 మంది వ్యక్తులపై పరిశోధన చేశారు ఆరోగ్య నిపుణులు. ఆహారపు అలవాట్లు జ్ఞాపకశక్తిపై ఎలా పని చేస్తున్నాయో తెలుసుకున్నారు. ఈ అధ్యయనం 438 మంది కొనసాగితే అందులో 108 మందికి అల్జీమర్స్ వ్యాధి వచ్చినట్టు తేలిందట. దీని ప్రకారం ఎక్కువగా నాన్ వెజ్ తింటే వయసు పెరిగే కొద్దీ మతిమరుపు వస్తుంది అంటున్నారు నిపుణులు. అంటే ఇంట్లో మనుషులను కూడా గుర్తించలేని పరిస్థితి కూడా వస్తుందట. ప్రతిరోజూ మాంసం తినేవారిలో అధిక బరువు, హై కొలెస్ట్రాల్, డయాబెటీస్, బీపీ, ఫ్యాటీ లివర్, గుండె సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం మరింత ఎక్కువ ఉంటుందట. ఈ సమస్యలు మాత్రమే కాదు ప్రతి రోజూ నాన్ వెజ్ తినే వారిలో నరాలకు సంబంధించిన సమస్యలు కూడా వస్తాయట. రోజూ పండ్లు, కూరలు, గింజలు తినే వారిలో నరాలకు సంబంధించిన సమస్యలు అసలు కనిపించడం లేదని పరిశోధనలో తేలిందట. మాంసాహారాలు ఎక్కువగా తీసుకుంటే నరాల సమస్యలు వస్తాయి సో స్కిప్ చేయండి. ఎక్కువగా తినకుండా లిమిట్ గా తినడం వల్ల ఈ సమస్యల నుంచి బయటపడవచ్చు. అతి సర్వత్రా వర్జయేత్. సో మితంగా తిని ఆరోగ్యంగా ఉండండని సలహా ఇస్తున్నారు నిపుణునలు.

## పెరుగు వల్ల ఇన్ని ప్రయోజనాలు ఉంటాయా?

పేగులకు మంచిది: పెరుగు లోని ప్రోబయోటిక్స్ పేగులు బాగా పనిచేయడానికి సహాయపడుతుంటాయి. కడుపు ఉబ్బరాన్ని తగ్గించే శక్తి కూడా ఈ పెరుగుకు ఉంటుంది. మానసిక ఒత్తిడి: పెరుగులోని యాంటీఆక్సిడెంట్లు, మంచి కొవ్వులు, ప్రోబయోటిక్‌లు మానసిక ఒత్తిడిని తగ్గిస్తాయి. ఒత్తిడిని కలిగించే కార్టిసాల్ హార్మోన్ ఉత్పత్తిని పెరుగు తగ్గిస్తుంది. ఈ హార్మోన్ నియంత్రణలో ఉంటే బరువు తగ్గుతుంటారు. జ్ఞాపకశక్తి మెరుగుదల: జ్ఞాపకశక్తిని పెంచుకోవాలనుకుంటే ప్రతిరోజూ పెరుగు తినాలి అంటున్నారు నిపుణులు. పెరుగులోని కాల్షియం, విటమిన్ డి జ్ఞాపకశక్తిని మెరుగుపరచడానికి సహాయం చేస్తుంది. చర్మ సంరక్షణ: పెరుగు తినేవారి చర్మం పొడిబారకుండా ఉంటుంది. తేమ వల్ల యవ్వనంగా కనిపిస్తారు కూడా. దురద ఉంటే కూడా పెరుగు తినడం వల్ల ఈ సమస్యకు చెక్ పెట్టవచ్చు అంటున్నారు నిపుణులు. పెరుగులోని జింక్, విటమిన్ సి, కాల్షియం చర్మానికి ఎంతో మేలు చేస్తుంటాయి. ఎముకలు, దంతాల బలం : ఎముకలు, దంతాలను బలోపేతం చేస్తుంది ఈ పెరుగు. వీటికి అవసరమైన ఫాస్ఫరస్, కాల్షియం లు కూడా ఇందులో ఉంటాయి. దీన్ని ప్రతిరోజూ తినడం వల్ల దంతాలు చాలా స్ట్రాంగ్ గా ఉంటాయి. ఎముకలను కూడా బలోపేతం చేయడం వల్ల కీళ్లనొప్పులు రాకుండా నిరోధించుకోవచ్చు. బిపి %డ% షుగర్ నియంత్రణ: పెరుగులోని పోషకాలు సులభంగా జీర్ణం అవడానికి కూడా ఈ పెరుగు ఉపయోగపడుతుంది. దీనిలోని ప్రోటీన్ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది. పెరుగులో ఉండే మెగ్నీషియం అధిక రక్తపోటును తగ్గిస్తుంది. గుండె ఆరోగ్యం: ప్రతిరోజూ పెరుగు తీసుకునే వారికి కొలెస్ట్రాల్ స్థాయిలు నియంత్రణలో ఉంటాయి అంటున్నారు నిపుణులు. రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. దీని వల్ల గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది. మెదడుకు మంచిది: పెరుగులో ఉండే ప్రోటీన్ మెదడు కణాల పెరుగుదల , నిర్వహణకు సహాయపడుతుంది అంటున్నారు నిపుణులు. పెరుగు, పంచదార రెండింటినీ కలిపి తింటే మెదడుకు మంచిదట. ఎందుకంటే పెరుగుతో పాటు పంచదార తిన్నప్పుడు లభించే గ్లూకోజ్ మెదడు శక్తిని పెంచడానికి మరింత సహాయపడుతుంది. శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుతుంది పెరుగు. ఇందులోని టైరోసిన్ వంటి అమైనో ఆమ్లాలు మెదడులో డోపమైన్, సెరోటోనిన్, నోర్‌పైన్‌ఫ్రైన్ వంటి హార్మోన్‌లను నియంత్రిస్తాయి.




## అలాంటివారు ఈ పండు తినకండి!



జామ పండు.. పేదల ఆపిల్ గా పేరు దక్కించుకున్న జామ పండు అన్ని సీజన్లో విరివిగా లభిస్తుంది. దానిమ్మ పండ్లతో పోల్చుకుంటే ఖర్చు కూడా చాలా తక్కువ. చిన్న పెద్ద అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరు కూడా జామ పండును ఎంతో ఇష్టంగా తింటారు. జామపండు పోషకాలకు నిలయం అని చెప్పవచ్చు. ఇకపోతే జామ పండు తినడం వల్ల శరీరానికి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కూడా లభిస్తాయి.. అయితే కొంతమందికి జామపండు పడదు. కొంతమందికి సైడ్ ఎఫెక్ట్స్ కూడా వస్తాయి. ఇంకొంతమంది ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఇకపోతే ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉన్నవారు జామ పండు తినకూడదో ఇప్పుడు చూద్దాం. జామ పండు చలికాలంలో తింటే బోలెడు ప్రయోజనాలు కలుగుతాయి. ఇందులో ఉండే విటమిన్ సి ఇమ్యూనిటీ పవర్ ను పెంచుతుంది. జామ పండు తినడం వల్ల రక్తపోటు తగ్గడంతో పాటు గుండె ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. జామ పండులో ఉండే విటమిన్ ఏ కంటి ఆరోగ్యాన్ని పెంచుతుంది. అలాగే శరీరానికి కావలసిన విటమిన్ డి కూడా లభిస్తుంది. ఇన్ని పోషకాలు ఉన్న జామ పండు కి కొంత మంది దూరంగా ఉండాలి.అలర్జీ సమస్యలతో బాధపడేవారు జామపండు తినకపోవడం మంచిది. అలాగే చర్మవ్యాధులు, శ్వాసకోశ వ్యాధులతో బాధ పడే వారు కూడా జామపండు తినకూడదు. జామ పండు తింటే చర్మం పై దద్దుర్లు, మంట, వాపు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఇలాంటి సమస్యలు ఉన్నవారు జామపండుకు దూరంగా ఉండటమే మేలు అని నిపుణులు చెబుతున్నారు. అలాగే గ్యాస్ట్రిక్, ఎసిడిటీ వంటి సమస్యలు ఉన్నవారు కూడా జామ పండుకు దూరంగా ఉండాలి. జామ పండు జీర్ణం అవ్వడానికి ఎక్కువ సమయం పడుతుంది కాబట్టి జీర్ణ సంబంధిత సమస్యలు ఉన్నవారు కూడా జామ పండుకు దూరంగా ఉండటమే మంచిది.

## పడుకునే ముందు వాము నీటిని తాగితే ఇన్ని లాభాలా?



వామును మెత్తటి పౌడర్‌గా చేసుకుని నిల్వ చేసుకోవాలి. పంటి నొప్పితో ఇబ్బంది పడుతున్నవారు.. అర టీ స్పూన్ వాము పౌడర్, కొద్దిగా ఆలివ్ ఆయిల్, గోరువెచ్చని నీటితో కలిపి తాగితే, పంటి నొప్పిని తగ్గిస్తుంది. అంతేకాదు..నోటి దుర్వాసన కూడా దూరమవుతుంది. గోరువెచ్చని నీటిలో వాము పౌడర్ కలిపి తాగడం వల్ల నెలసరి సమయంలో మహిళలు ఎదుర్కొనే తిమ్మిర్లు, కడుపు నొప్పిని దూరం చేస్తుంది. పొత్తి కడుపు తగ్గుతుంది. ఇలా క్రమంగా వాము వాటర్ తాగుతూ ఉంటే.. బరువు కూడా తగ్గుతారు. ఇందుకోసం వాము పొడి లేదంటే, వాముని నేరుగా కూడా తీసుకోవచ్చు. వాములో యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. అందువల్ల శ్వాస కోస వ్యాధులు రాకుండా ఉంటాయి. ఒక వేళ జలుబు, దగ్గు, కఫం లాంటి సమస్యలతో బాధపడుతున్న వారు ఈ నీటిని తాగడం వల్ల అవి తగ్గుముఖం పడతాయి. రాత్రి పడుకునే ముందు ఇలా గోరువెచ్చని నీటిలో వాము పౌడర్‌ని కలిపి తాగడం వల్ల జీర్ణ సమస్యలు దూరమవుతాయి. సాధారణంగా కడుపు ఉబ్బరం, త్రేన్పులు, జీర్ణ సమస్యల్ని దూరం చేయడంలో ఈ వాము వాటర్ బాగా హెల్ప్ చేస్తాయి. వాముని కప్పున్నర నీటిలో వేసి మరిగించి కప్పు అయ్యే వరకూ ఉంచాలి. దీనిని ఫిల్టర్ చేసి రెగ్యులర్‌గా తీసుకుంటే బరువు తగ్గుతారు. పిల్లలకు అరుగుదల సరిగ్గా లేకపోయినా, పెద్దలు గ్యాస్ లాంటి వాటితో బాధ పడుతున్నా వాము ఔషధంగా పనిచేస్తుంది. వాముతో జీర్ణ సంబంధిత సమస్యలను దూరం చేస్తుంది.




# రాజాసాబ్ ముగింపులో ప్రభాస్

కథానాయకుడు ప్రభాస్ 'ది రాజాసాబ్' చిత్రీకరణను ముగించే పనిలో ఉన్నారు. అలాగే ప్రభాస్‌తో హను రాఘవపూడి చేస్తోన్న చిత్రాన్ని చకచకా పరుగులు పెట్టిస్తున్నారు. ఇక ఇప్పుడు మరోవైపు 'స్పిరిట్'ను పట్టాలెక్కించేందుకు జోరుగా సన్నాహాలు చేసుకుంటున్నారు. 'యానిమల్' విజయం తర్వాత సందీప్ రెడ్డి వంగా తెరకెక్కిస్తున్న బహుభాషా చిత్రమిది. భద్రకాళి పిక్చర్స్ ప్రొడక్షన్స్, టీ--సిరీస్ ఫిల్మ్స్ సంస్థలు నిర్మిస్తున్నాయి. త్రిప్తి దిమ్రి కథానాయిక. ప్రస్తుతం పూర్వ నిర్మాణ పనుల్లో ఉన్న ఈ సినిమాని సెప్టెంబరు నుంచి సెట్స్‌పైకి తీసుకెళ్లేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు- సమాచారం. ఇప్పటికే దీని కోసం ప్రభాస్ బల్క్ డేట్స్ కేటాయించినట్లు- సమాచారం ప్రస్తుతం దీనికి తగ్గట్లు-గానే పూర్వ నిర్మాణ పనుల్ని వేగవంతం చేసినట్లు తెలిసింది. హైఓల్టేజ్ కాప్ యాక్షన్ థ్రిల్లర్‌గా ముస్తాబవుతున్న ఈ సినిమాలో ప్రభాస్ శక్తిమంతమైన పోలీసు పాత్రలో కనువిందు చేయనున్నారు. దీన్ని తొమ్మిది భాషల్లో ప్రపంచవ్యాప్తంగా ఒకేసారి విడుదల చేయనున్నారు. ఈ చిత్రానికి సంగీతం: హర్షవర్ధన్ రామేశ్వర్.

# ఫిష్ వెంకట్‌కు ప్రభాస్ సాయంఅంటూ ప్రచారం



### అదంతా ఉత్తిదే అని కొట్టి పారేసిన కుటుంబం

తన భర్త ఆరోగ్యం రోజురోజుకూ క్షీణిస్తోందని, దీనస్థితిలో ఉన్న తమను ఆదుకోవాలంటూ నటుడు ఫిష్ వెంకట్ భార్య సువర్ణ కోరుతున్నారు. వెంకట్ నాలుగేళ్లుగా రెండు కిడ్నీలూ చెడిపోవడంతో డయాలసిస్ ద్వారా చికిత్స పొందుతున్నారు. ప్రస్తుతం ఆయన బోడుప్పల్‌లోని ఆర్బీఎం ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటున్నారు. అయితే వెంకట్ ఆరోగ్య పరిస్థితిపై నటుడు ప్రభాస్ స్పందించి రూ.50లక్షలు ఆర్థిక సాయం అందించారని వస్తున్న వార్త అవాస్తవమని ఆయన భార్య సువర్ణ తెలిపారు. ప్రభాస్‌కు ఈ విషయం తెలియక పోవచ్చని.. తెలిస్తే తమకు తప్పకుండా సాయం చేస్తారని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సినీ పెద్దలు, దాతలు ముందుకు వచ్చి తన భర్తను కాపాడాలని కోరారు. తీవ్ర అనారోగ్యంతో టాలీవుడ్ సహాయ నటుడు ఫిష్ వెంకట్ ప్రస్తుతం కిడ్నీ సంబంధిత సమస్యలతో ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటున్నారు. ఆయనకు తప్పనిసరిగా కిడ్నీ మార్పిడి చేయాల్సి ఉండగా... ఆపరేషన్‌కు రూ.50 లక్షల వరకూ ఖర్చవుతుందని వైద్యులు తెలియజేశారు. అయితే ఎవరైనా దాతలు ఉంటే సాయం చేయాలని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు. వెంకట్ కుమార్తె సహా కుటుంబ సభ్యులు ఇప్పటికే పలుమార్లు ఆర్థిక సహాయం కోరినప్పటికీ, సినీ పరిశ్రమ నుంచి పెద్దగా స్పందన రాలేదట. కుటుంబం చేసిన విజ్ఞప్తికి గబ్బర్ సింగ్ గ్యాంగ్ (కొంతమంది సహనటులు) మాత్రమే స్పందించారని, మిగిలిన వారు ఎవరు కూడా రెస్పాండ్ కాలేదని వార్తలు వచ్చాయి. అయితే ప్రముఖ హీరో ప్రభాస్ ఫిష్ వెంకట్‌కు రూ. 50 లక్షల సాయం ప్రకటించారని స్థానిక, జాతీయ మీడియాల్లో వార్తలు వచ్చాయి.ఆపరేషన్‌కి కావల్సిన సాయం అందిస్తామని ప్రభాస్ టీం నుండి ఒకరు కాల్ చేసినట్టు జోరుగా ప్రచారాలు అయితే నడిచాయి. దీనిపై కొందరు ప్రభాస్ టీమ్‌ని వివరణ కోరగా, తాము కాల్ చేయలేదని, ఏదైన విషయం ఉంటే మీడియా ద్వారా తెలియజేస్తామని అన్నారట. దీంతో ప్రభాస్ సాయంకి సంబంధించి వచ్చిన వార్తలు అన్నీ ఫేక్ అని తేలింది. కుటుంబ సభ్యులు ఒక కిడ్నీని దానం చేయాలన్నా కూడా వారిది మ్యాచ్ కావడం లేదట. నా తండ్రి రక్తం గ్రూపు నాది మ్యాచ్ కాకపోవడంతో డాక్టర్స్ తిరస్కరించారు. నాన్న తమ్ముడి బ్లడ్ గ్రూప్ మ్యాచ్ అయినా కూడా ఆయనకు పలు అనారోగ్య సమస్యలు ఉన్నాయి. దాతలు ఎవరైనా ఉన్నారేమోనని డోనర్ సంస్థలను సంప్రదిస్తున్నాం అని కుటుంబ సభ్యులు తెలియజేశారు. ఫిష్ వెంకట్ విలన్, హాస్య పాత్రలతో ప్రేక్షకులకి మంచి వినోదాన్ని పంచారు.. గబ్బర్ సింగ్, బన్నీ, దిల్, నాయక్, అత్తారింటికి దారేది, డీజే టిల్లు, అదుర్స్, ఢీ, మిరపకాయ్ వంటి హిట్ సినిమాలలో నటించి మంచి పేరు తెచ్చుకున్నారు. ఇటీ-వల ఆహాలో రిలీజ్ అయిన 'కాఫీ విత్ ఎ కిల్లర్' మూవీలో కూడా నటించి అలరించారు. అలాగే, 'మా వింత గాధ వినుమా' మూవీలో కనిపించి సందడి చేశారు.




# ఓ భామ అయ్యో రామ అంటోన్న సుహాస్ ..

సినిమా సినిమాకు డిఫరెంట్ కథలను ఎంచుకుంటూ దూసుకెళ్తుతున్న కథానాయకుడు సుహాస్ తాజాగా నటిస్తున్న రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్ 'ఓ భామ అయ్యో రామ'. మలయాళంలో జో అనే చిత్రంతో అందరి హృదయాలను దోచుకున్న నటి మాళవిక మనోజ్ ఈ చిత్రంతో తెలుగులో కథానాయికగా పరిచయమవుతోంది. రామ్ గోధ దర్శకుడు. వీ ఆర్ట్స్ పతాకంపై హరీష్ నల్ల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రముఖ కథానాయకుడు రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా ఈ చిత్రాన్ని విడుదల చేయనుంది. జులై 11న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ చిత్రం నుంచి తాజాగా మేకర్స్ థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేశారు. ట్రైలర్ చూస్తుంటే.. ఇదొక క్యూట్ అండ్ ఎంటర్-టైనింగ్ లవ్‌స్టోరీలా అనిపిస్తుంది. ట్రైలర్‌లోని ప్రతి ఫ్రేమ్ కలర్‌ఫుల్‌గా ఉంది. సుహాస్ ఎంతో ఎనర్జీగా కనిపించాడు. హీరోయిన్ మాళవిక, హీరో సుహాస్ మధ్య వచ్చే సన్నివేశాలు ఎంతో వినోదాన్ని పంచాయి. ఇక ఈ చిత్రంలో దర్శకులు హరీశ్ శంకర్, మారుతి అతిథి పాత్రల్లో మెరవబోతున్నారు.

# హీరోగా వస్తున్న టూరిస్ట్ ఫ్యామిలీ డైరెక్టర్




టూరిస్ట్ ఫ్యామిలీ సినిమాతో మొదటి చిత్రంతోనే బ్లాక్ బస్టర్ అందుకున్నాడు దర్శకుడు అభిషన్ జీవింత్. శశి కుమార్, సిమ్రాన్ ప్రధాన పాత్రల్లో వచ్చిన ఈ చిత్రం తమిళంలో రూ.100 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. అయితే ఈ సినిమా తర్వాత అభిషన్ మరో సినిమాను తెరకెక్కిస్తాడు అనుకుంటే హీరోగా ఎంట్రీ ఇవ్వబోతున్నాడు. ఇందుకు సంబంధించిన వార్తలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. అభిషన్ హీరోగా అరంగేట్రం చేయబోతున్న ఈ సినిమాకు 'కరెక్టెడ్ మచ్చి' అనే టైటిల్ పెట్టినట్లు తెలుస్తుంది. ఇందులో మలయాళ నటి అనస్వర రాజన్ హీరోయిన్‌గా నటించబోతున్నట్లు- సమాచారం. అభిషన్ జీవింత్ 'టూరిస్ట్ ఫ్యామిలీ' సినిమాలో ఒక చిన్న పాత్రలో నటించిన విషయం తెలిసిందే. చేసింది చిన్న పాత్రే అయిన తన నటనతో అందరిని మెప్పించాడు. అయితే ఇప్పుడు పూర్తిస్థాయి నటుడిగా మారుతుండడంతో ఈ ప్రాజెక్ట్‌పై మంచి అంచనాలు ఏర్పడ్డాయి. 'కరెక్టెడ్ మచ్చి' సినిమాకు టూరిస్ట్ ఫ్యామిలీ చిత్రానికి కో-డైరెక్టర్‌గా పనిచేసిన అభిషన్ సహచరుడు దర్శకత్వం వహించనున్నారని టాక్. ఈ ప్రాజెక్ట్ ప్రారంభ దశలో ఉందని, త్వరలో అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉందని సమాచారం. అనస్వర రాజన్ సూపర్ శర, థగ్స్, రేఖచిత్రం, పైంకీలి వంటి చిత్రాలతో గుర్తింపు పొందింది.